www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 273 శనివారం, జూన్ 14, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ



- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమనాశ్రయంలో అధికారులతో సమీక్ష
- సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా..?
- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరమార్శించిన ప్రధాని మోడీ



అహ్మదాబాద్, జూన్ 13: అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. మిగతావి 2లో



## సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

హైదరాబాద్,జూన్13: సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వోగా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు. గతంలో అనేక కీలక పదవులు నిర్వహించిన మల్సూర్ మిగతావి 2లో

## ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు
# ప్రారంభం

- హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు
- పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
- విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన
- అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్



హైదరాబాద్,జూన్13:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా మిగతావి 2లో



## 16న విచారణకు రండి

### - కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు

హైదరాబాద్,జూన్13: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచార ణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో మిగతావి 2లో

## తెలంగాణలో మరో ఐదు రోజులు
# భారీ వర్షాలు..!



హైదరాబాద్,జూన్13: రాష్ట్రంలో నైరుతి రుతు పవనాలు మళ్లీ చురుకుగా మారాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్న సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నెల 14న నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, మిగతావి 2లో



## సిఎంను కలిసిన కొత్త మంత్రులు

### - అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిల కృతజ్ఞతలు

హైదరాబాద్,జూన్13: మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలుతెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.

## ఎసిబి నోటీసులు ముమ్మాటికీ
# కక్షసాధింపే...


- యధేచ్ఛగా దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- డైవర్షన్ పాలిటిక్స్ అమలుచేస్తున్న రేవంత్
- ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్,జూన్13: ఫార్ములా ఈ కార్ల రేసింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపే తప్ప మరొకటి కాదని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎంఎల్‌ఎ హరీష్‌రావు ఎక్స్ వేదికగా ఆరోపించారు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నా రని అనడానికి కెటిఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసు లే నిదర్శనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కెటిఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీ సేందుకే రేవంత్ రెడ్డి నోటీసులు పంపించారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బిఆర్ఎస్‌ను బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తు న్నారని చెప్పారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదని, రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయని పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ట పెరిగిందని, పెట్టు-బడులు కూడా వచ్చాయని మిగతావి 2లో

## ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా
# రైతు భరోసా ఆగదు

- రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి
- కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది
- ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



ఖమ్మం,జూన్13: ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథ పాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 మిగతావి 2లో

శనివారం,
జూన్ 14, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

(మొదటి పేజీ తరువాయి)

నాటి కేంద్రమంత్రి వేణుగోపాలాచారి వ్వవ పిఎస్‌గా కూడా పని చేశారు. తనను సిపిఆర్‌వోగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మల్సూర్‌ను అభినందించారు. ఇష్టపి వరకు సిపిఆర్‌వోగా పనిచేసిన అయోధ్యారెడ్డి సమాచార కమిషనర్‌గా నియమితులయ్యారు.

# 16న విచారణకు రండి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీ బీ.. తాజాగా మరోసారి కేటీ–ఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

# తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..!

(మొదటి పేజీ తరువాయి)

నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో అక్కడకక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 15న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో, 16, 17 తేదీల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో, 18న ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు కురిసే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

## దళితులపై అక్రమ కేసులు దారుణం

### - జైలులో ములాఖత్‌లో పరామర్శించిన ఎంపి కొండా

/హైదరాబాద్,జూన్13: దళితులపై రేవంత్‌రెడ్డి సర్కా రు అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు తరలించడం అన్యా యమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైద రాబాద్ నగర శివారు మైలార్‌దేవ్‌పల్లి పరిధి అత్తాపూర్‌లోని స్థాని కులపై పెట్టిన అక్రమ కేసులపై పార్లమెంటు–లో ప్రస్తావి ంచనున్నట్లు– తెలిపారు. మూడు రోజుల క్రితం జంతు కళేబరా లను వాంబే కాలనీలోని దళిత వాడకు తరలిస్తుండగా కొందరు యువకులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు సుమారు 21 మందిని అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈక్రమంలో చంచల్‌గూడ జైలులో ఉన్న హిందూ దళిత కార్యకర్తలను కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ములాఖత్ ద్వారా పరామర్శించారు. దళిత వాడలో జంతు వ్యర్థ పదార్థాలను వేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులపై పార్లమెంటులో ప్రస్తావించ డమే కాకుండా జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలుస్తామన్నారు

## ఎసిబి కేసుల్లో నిజాలు తేలుద్దామా..?

### - లై డిటెక్టర్ పరీక్షకు సిఎం రేవంత్ సిద్ధమా

### - ఎక్స్ వేదికగా సవాల్ విసిరిన బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్,జూన్13: సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసెడింట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు–.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని మాటిస్తున్నాను. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉంది. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్మూ, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా? అని ప్రశ్నించారు. ఓవైపు మీ దివాళాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ఓ ముఖ్యమంత్రిగా నిస్సిగ్గుగా మీ అసమర్థతను చాటుకుంటున్న ఈ తరుణంలో.. విచారణల కోసం ప్రజాధనాన్ని వృథా చేయడం మానుకుని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం కావాలని పేర్కొన్నారు. కేటీఆర్‌కు తాజాగా

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ–171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు–ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది‘ అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు–చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11–ఏ సీటు–లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి.గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

# ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు– నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్చు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ– ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు– కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు–బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు–నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్ల లో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

# ఎసిబి నోటీసులు ముమ్మాటికీ కక్షసాధింపే...

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణ ప్రతిష్ట పెంచినందుకా కెటిఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం నోటిసుల ప్రతాపం..? అని ప్రశ్నించారు. 2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయారని, అలాంటిది బిఆర్ఎస్ ప్రభుత్వం,కెటిఆర్ కృషి వల్ల ఫార్ములా వన్ వంటి ప్రతిష్టాత్మక రేస్‌ను భారతదేశానికి అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొని వచ్చారని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబా ద్‌లో నిర్వహించి పెట్టు–బడులను ఆకర్షించారని, అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టు–బడి పెట్టేందుకు ముందుకు వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటకలిపిందని మండిపడ్డారు. అందాల పోటీ–తో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కెటిఆర్‌కి ఎసిబి నోటీసులు ఇచ్చిందని స్పష్టమవు తున్నదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని రకాలుగా వేధించినా ఆయన వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బిఆర్ఎస్ ఆపదు అని హరీష్‌రావు స్పష్టం చేశారు.

# అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

### ● వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్

/హైదరాబాద్,జూన్13: తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు– చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు– తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు– సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు– వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ– అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం–2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు– డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు

# ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రైతు భరోసా ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు– రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల గుర్తుచేశారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని మంత్రి చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు. రైతు బంధు పేరుతో గతంలో అన్ని పథకాలు ఆపేశారు. కానీ ఇప్పుడు అన్నింటినీ ఒక్కొక్కటిగా తీర్చు కుంటూ వస్తున్నాం. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లింది రూ.36,000 కోట్లని వెల్లడిం చారు. విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పా రు. నకిలీ విత్తనాల విషయంలో పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో షిప్ రాకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచి ంచారు. అన్ని జబ్బులకూ కారణం యూరియా. కేంద్రానికి కూడా సలహా ఇచ్చాను. యూరియా తగ్గిస్తే మన పంటలకు ప్రపంచ మార్కెట్ లో విలువ పెరుగుతుందని అన్నారు. డ్రై ల్యాండ్ పంటలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు–, గతంలో ఇచ్చినట్లే ఇప్పుడు కూడా మద్దతు ఇస్తామని చెప్పారు. తోటలు వేసిన రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చే యోచనలో ఉన్నామన్నారు. పెంచిన మద్దతు మొత్తం రూ. 6,000. మునుపు రూ.5,000 ఇస్తే, ఇప్పుడు పెంచాం అని తెలిపారు.పామాయిల్ ఉత్పత్తిపై ప్రాము ఖ్యత పెరుగుతోంది. కొణిజర్లలో రిఫైనరీ, సీడ్ గార్డెన్ ఏర్పాటు– అవుతుంది. ఇది దేశంలో ఎక్కడా లేనిది. వచ్చే సీజన్‌కు వెంసూర్, కొణిజర్ల ఫ్యాక్టరీలు సిద్ధం చేస్తాం అని వెల్లడించారు. తెలం గాణలో మినిమం గ్యారెంటీ– ప్రైస్ ఉండాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకురాగలమని భావిస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తిలో టాప్‌లో ఉందని గుర్తుచేశారు. కాళేశ్వరంపై ఈటల రాజేందర్ ఆరోపణలపై స్పందిస్తూ, కమిషన్ రిపోర్ట్ వచ్చి న తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు, కానీ అభివృద్ధి జరగాలని అన్నారు. అలాగే మార్కెట్ చైర్మన్ నియామకం ఎమ్మెల్యే పరిధిలో జరిగిందని పేర్కొన్నారు.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు




హైదరాబాద్,జూన్13: పసిడి ప్రియులకు బ్యాడ్ న్యూస్.. రాకెట్ వేగంతో దూసుకుపోతున్న బంగారం ధరలు తాజాగా ఆల్ -టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీంతో తులం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,950 పెరగగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.2,120 పెరిగింది. దీంతో హైదరాబాద్ మార్కెట్ లో బంగారం ధరలు ఇలావున్నాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 92,950 చేరుకోగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల

## ఆర్టీవో అధికారుల ఆకస్మిక తనిఖీలు




**జోగులాంబ గద్వాల .అలంపూరు జూన్ 13** శాంతినగర్ గద్వాల ప్రాంతాలలో స్కూల్ బస్సుల పై ఆర్టీవో అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులలో విద్యార్థులను చేరవేస్తున్నారనే ముందస్తు విద్యార్థుల దృష్టిని ఉంచుకొని అధికారులు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించి ఫిట్నెస్ లేని మూడు బస్సులను సీజ్ చేశామని ఆర్టీవో వెంకటేశ్వరరావు వెల్లడించారు.జిల్లాలోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తప్పనిసరిగా స్కూల్ బస్సులు ఫిట్నెస్ పొందాలని. రవాణా శాఖ ఉత్తర్వులను ఉల్లంఘించి ఫిట్నెస్ లేని వాహనాలను నడిపితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.విద్యార్థుల విషయంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు నిర్లక్ష్య ధోరణి వీడాలన్నారు.జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్ల బస్సుల పై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

## 58 సార్లు రక్త దానం చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కుంచం కృష్ణారావు





**మధిర మున్సిపాలిటీ: జూన్ 13**
ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధిలో గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు,రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు, భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు (బి. పాజిటివ్) ఇప్పటివరకు 58 సార్లు రక్తదానం చేసి బ్లడ్ డోనర్ గా పేరు పొందాడు.ప్రతి సేవా కార్యక్రమంలో ముందు గా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎక్కడ బ్లడ్ డొనేట్ చేయాలన్నా ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ అక్కడకు వెళ్లి రక్తదానం చేసి వచ్చేవాడు. అత్యవసర పరిస్థితుల్లో కూడా సుదూరప్రాంతాలకు (హైదరాబాద్, గుంటూరు) వెళ్లి కూడా రక్త దానం చేసి పలువురితో ప్రశంసలు అందుకున్నారు. జూన్ 2023 లో టీజీఎస్ఆర్టిసి బ్లడ్ డొనేషన్ క్యాంపులో కూడా పాల్గొని రక్తదానం చేసి సర్టిఫికెట్ పొందినారు. సమాజానికి సేవ చేసే విషయంలో ఎప్పుడూ ముందుంటాడు ఈ కుంచం కృష్ణారావు.

## సబ్సిడీతో రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ..




**జియ్యమ్మ వలస మండలం: జూన్ 13**
పార్వతీపురం మన్యం జిల్లా, జియ్యమ్మ వలస మండలం, శిఖబడి గ్రామంలో రైతు సేవ కేంద్రం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించే నాణ్యమైన విత్తనాలు కట్టెలు, జిలుగులు, నవధాన్యాలును రైతులకు పంపిణీ చేశారు.సబ్సిడీ విత్తనాలను రైతులందరూ సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకు లు దాసర రామారావు నాయుడు, ఎక్స్ సర్పంచ్ లచ్చిరెడ్డి సుదర్శన్ రావు ,టీడీపీ సీనియర్ లీడర్ దాసర నాగభూషణరావు నాయుడు , జనసేన నియోజకవర్గం ఐటి ఇంచార్జ్ లచ్చిపతుల రంజిత్ కుమార్ , బూత్ ఇన్చార్జులు ఎర్ర సత్యనారాయణ , మంత్రపుడ్డి తాతబాబు, గొట్టాపు కృష్ణమూర్తి నాయుడు, గ్రామ వ్యవసాయ అధికారి కె.దీపిక వారి సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం ఆదిలాబాద్ మండల అధ్యక్షులుగా భూమన్న నియామకం



**ఆదిలాబాద్ : జూన్ 13** ఆదిలాబాద్ జిల్లా అదిలాబాద్ రూరల్ మండలం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ మండల అధ్యక్షులుగా బండోల్ల భూమన్న ను సొసైటీ జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్ నియమించారు. ఈ సందర్భంగా భూమన్న మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల సమన్వయంతో సమాచార హక్కు చట్టం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. సహ చట్టం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని, సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు సంతోష్, తన నియామకానికి సహకరించిన జిల్లా కమిటీ సభ్యులకు భూమన్న కృతజ్ఞతలు తెలిపారు.ం

## ప్రవేట్ స్కూల్ బస్సులు తనిఖీ చేసిన :-మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కవిత




**జుక్కల్: జూన్ 13,**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో శుక్రవారం రోజున మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కవిత ఆధ్వర్యంలో స్కూల్ బస్సులు తనిఖీ నిర్వహించారు. బిచ్కుంద, పిట్లం, జుక్కల్ మండలాల్లో తనిఖీలు చేసినట్లు ఏఎంవీఐ కవిత తెలిపారు. స్కూల్ బస్సులకు ఫిట్ నెస్ తప్పకుండా ఉంచాలని ఎలాంటి అనుమతి లేకుండా స్కూల్ బస్సులు నడిపే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కవిత స్పష్టం చేశారు. కానిస్టేబుల్ మోయిన్ తదితరులు పాల్గొన్నారు.



## వాజేడు ఎస్సైగా జక్కుల సతీష్

**ములుగు ప్రతినిధి జూన్ 13(పీపుల్స్ న్యూస్):**వాజేడు మండలం నూతన ఎస్సై గా జక్కుల సతీష్ ను నియమించినట్లు తెలుస్తోంది ఆయన స్థానంలో వెంకటాపూర్ లో పనిచేస్తున్న సతీష్ ను నియ మించినట్లు సమాచారం కాగా ఈ విషయంపై అధికారికంగా ఉత్తర్వులు రావాల్సి ఉంది

## "ఆకస్మికంగా బదిలీ అయిన ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్




**ములుగు ప్రతినిధి జూన్ 13 (పీపుల్స్ న్యూస్):** ఏటూరునాగారం ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తాజుద్దీన్ ఆకస్మిక బదిలీ అయ్యారు. ఎస్సై తాజుద్దీన్ ను భూపాలపల్లి ఎస్పీకి అటాచే చేసినట్లు తెలుస్తుంది. కాగా వాజేడు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాజ్‌కూమార్‌ను ఏటూరునాగారం ఎస్సైగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఇదీలా ఉండగా ఏటూరునాగారం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై తాజుద్దీన్ ఫ్రెండ్లీ పోలిస్ అమలు విధానంలో మండల వ్యాప్తంగా ప్రజల నుండి మంచి పేరుంది.ఎర్రబెల్లి జైలుకెళ్లడం ఖాయం : హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అక్రమ పశు రవాణా, పేకాట, అక్రమ ఇసుక రవాణా, గంజాయి వంటి అక్రమాలను అరికట్టడంలో కీలకంగా వ్యవహ రిస్తూ తనదైన శైలిలో పని చేశారు. గోత్తికొయ వాసులకు నిత్యం అందుబాటు లో ఉంటూ పలు సేవలు అందించారు. జాతీయ రహదారి పై నెలకొన్న గుంతల సమస్యలను పలుమార్లు ఆయన సొంత ఖర్చులతో మరమత్తులు చేపించి మండల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ ఎస్సైగా అవార్డు అందుకున్న తాజుద్దీన్ ఆకస్మికంగా బదిలీ కావడం పై స్థానికంగా చర్చలు జరుగుతున్నాయి."

## చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోల ను సోషల్ మీడియా పై ప్రసారం చేసిన అలోప్ పై కేసు నమోద్

**సిర్పూర్ : జూన్ 13:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని బెంగాలీ క్యాంపుకు చెందిన అలోప్ బాల అనే వ్యక్తి చైల్డ్ ఫోర్నోగ్రఫీ వీడియోలను చూడడం,షేర్ చేయడం సోషల్ మీడియా నందు ప్రచారం చేసినందుకు ఢిల్లీ నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో సమాచారాన్ని జిల్లా ఎస్పీ కార్యాలయం ద్వారా సిర్పూర్(టి) పోలీసులకు అందించగా ఎస్ఐ కమలాకర్ పై సమాచారాన్ని కౌటాల సిఐ ముత్యం రమేష్ దృష్టికి తీసుకు వెళ్లగా దర్యాప్తులో భాగంగా సిఐ ముత్యం రమేష్ నిందితుడిని తన ఇంటిలో అదుపులో తీసుకొని అరెస్టు చేసి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై కమలాకర్ తో కలిసి సిఐ ముత్యం రమేష్ మాట్లా డుతూ!నిందితుడు అలోప్ బాలా తన స్మార్ట్ మొబైల్ ఫోన్ అందర్ లో ఫేస్బుక్ ఓపెన్ చేసి చైల్డ్ వీడియోలను అప్లోడ్ చేసి చూడడమే కాకుండా చైల్డ్ కు సంబంధించిన వీడియో లను షేర్ చేయడంతో ఈ వ్యక్తిపై నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ట్రాక్ చేసి రిపోర్ట్ ఇవ్వడంతో ఇతనిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 ప్రకారం కేసు నమోదు చేయడంతో పాటు షేర్ చేసినందుకు అదే విధంగా చైల్డ్ ఫర్నోగ్రఫీ చూసినందుకు సెక్షన్ 2000 ఆఫ్(15) ప్రకారం పోక్స్ కేసు నమోదు చేశామని అన్నారు. ఇతను గతంలో కూడా ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడడం తో కేసు నమోదు అయి ఉండగా ప్రస్తుతం కూడా అదే మాదిరిగా రెండోసారి ఇలాంటి నీచమైన చర్యలు పాల్పడడంతో ఇతనికి రిమాండ్ తరలిస్తున్నామని సిఐ రమేష్ తెలిపారు. సైబర్ నేరాలు ఎక్కువ జరుగుతున్న సందర్భంగా మన అండరాయిడ్ స్మార్ట్ మొబైల్ ఫోన్ ను చెడు కొరకు కాకుండా మంచి కొరకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇలాంటి మోనోగ్రాఫీ చూడడమే నేరం అలాంటిది చైల్డ్ కు సంబంధించి వీడియోలు చూడడం షేర్ చేయడం చాలా తప్పు కాబట్టి తెలిసి తెలియక ప్రజలు మరియు యువకులు ఏట్టి పరిస్థితు లలో చిన్న పిల్లలకు సంబంధించిన ఫోటోగ్రఫీ వీడియోలు చూడడం షేర్ చేయడం ,ప్రచారం చేయడం నేరం ఇలాంటి కేసులలో ఇరుక్కుని బాధితులు, నేరస్తులు కావద్దని తర్వాత ఇబ్బందులు పడవద్దని అన్నారు.ఇలాంటి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తామని సిఐ ముత్యం రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కమలాకర్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాల కార్మిక వ్యవస్థను నిర్మించడానికి అధికారులు ముందుకు రావాలి సూపర్వైజర్ ఝాన్సీ రాణి

**సిర్పూర్ : జూన్ 13,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని ఐకెపి కార్యాల యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జూన్ 12 ను పురస్కరించుకొని అట్టి సందర్భంలో కిషోర బాలి కలు మరియు వారి తల్లి దండ్రులతో కలిసి ప్రత్యేక్య సమావేశం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అది కారులైన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సిడిపిఓ విజయ లక్ష్మి,ఎంపిడిఓ సత్యనారా యణలతో కలిసి ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అధికా రులతో కలిసి సూపర్వై జర్ ఝాన్సీ రాణి మాట్లాడు తూ! ప్రతి సంవత్సరం జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటారని బాల కార్మిక వ్యవస్థ అంటే పిల్లలను చదువుకు దూరం చేసి పని చేయించడం కాదని ఇది వారి బాల్యం ఆరోగ్యం,విద్యను,దెబ్బ తీస్తుందని పేదరికం అవగాహన లేనివల్ల ఈ సమస్య తలెత్తుతుందని అన్నారు. ఈ దినోత్సవం రోజు పిల్లల హక్కులను కాపాడి వారికి విద్య,ఆట ఆనందం,అందించాలని అవగాహన




కల్పిస్తున్నా మని బాల కార్మిక వ్యవస్థ ను అంతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందు కు వెళ్తున్నామని అన్నారు. బాలల ప్రగతి దేశ ప్రగతికి సోపనమని అన్నారు. భారమైన శ్రమకు బలైపో తున్న బాలబాలికల చేత పలక బలపం పట్టిస్తే ఎంతో మంది కలెక్టర్లు,డాక్టర్లు, ఇంజనీర్లు,టీచర్లుగా,వివిధ రంగాలలో ఉత్తములుగా తయారవుతారని,దీర్ఘ కాలంలో దేశ అభివృద్ధికి తోడ్పడే 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడిలో చదువు కోవాలని బాల హక్కుల్లో భాగంగా బాల కార్మికుల నిర్మూలనకు మండల అధికారులు అందరూ సమిష్టిగ కృషి చేసి తోడ్పడాలని అన్నారు అదేవిధంగా పట్టణాల్లో గ్రామాలో బాల కార్మికులకు ఎవరైనా గుర్తించినట్లయితే తహసిల్దార్, మండల అభి వృద్ధి అధికారి,చైల్డ్ డిపార్ట్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికా రులకు,పోలీసుల కు,గ్రామ పంచాయతీ సెక్రట్లకు, అంగన్వాడి వర్కర్లకు సమాచార అందించి బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, కిచోర బాలికలు, వారి తల్లిదండ్రులు,సూర్ ఎన్జీవో కోఆర్డినేటర్ ఎం. దేవాజీ,మండల అధికా రులు తదితరులు పాల్గొ న్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు

**ఓదెల: జూన్ 13** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని ఓదెల రైతు వేదిక లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన సమావేశం పెట్టడం జరిగింది. కార్యక్రమం లో పెద్దపల్లి వ్యవసాయ డివిజన్ ఏ డి ఏ మడికొండ శ్రీనాథ్ పాల్గొని రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు సోదరులు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన పెంచుకొని ప్రకృతి వ్యవసాయ చేసుకోవాలన్నారు. గత కొన్ని సంవత్సరాల్లో వ్యవసాయ పద్ధతులూ చాలా వరకు మార్పులు జరిగాయి అని అన్నారు. పూర్వకాలం లో రైతులు సహజ సిద్ధంగా వ్యవసాయం చేసి సారవంతమైన భూములు మన తరాలకు అందించారని అని అన్నారు. ప్రస్తుతం రైతులు పెరిగిన అవగాహన రీత్యా వ్యవసాయం లో అనేక రసాయనిక ఎరువులు పురుగు మందులు గడ్డి మందులు వాడుతున్నారు. దాని వలన భూ సారం దెబ్బతిని వ్యవసాయం లో పెట్టుబడి పెరుగుతుంది అన్నారు. రైతు సోదరులు భూసార పరీక్షలు చేసుకుంటూ సహజ సిద్ధ వ్యవసాయ పద్ధతులు పాటించాలి అని అన్నారు. నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ ( ఎన్ ఎం ఎన్ ఎఫ్ ) పథకం లో భాగంగా నామ్నానిపల్లి గ్రామం పైలట్ గ్రామం గా ఎన్నిక అయిందని, రైతు సోదరులు రసాయన ఎరువులు పురుగుమందులు కాకుండా సహజ సిద్ధ వ్యవసాయం చేయాలన్నారు. సందర్భంగా అధికారులు రైతు చేలల్లో భూసార




పరీక్ష కోసం మట్టి నమూనాలు తీసుకున్నామని అన్నారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్,వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్ పాస్ ధరల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం

**విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలి**
**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి**

**ఆసిఫాబాద్:జూన్13,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులకు సంబంధించి బస్సు పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ!టీజి ఆర్టీసీ డిపో మేనేజర్ కేవి. రాజశేఖర్ కు వినతి పత్రాన్ని సమర్పించిన అనంతరం ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ! తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న బస్ పాస్ చార్జీల పెంపు నిర్ణయం ద్వారా విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తనున్నాయి. ఈనెల 12 నుంచి పాఠశాలలు మరియు కళాశాలలు రీఓపెన్ అవుతున్న సందర్భంగా బస్ పాస్ చార్జీలు పెంచి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసేలా వ్యవహరిస్తున్నాదని మండిపడ్డారు. హైదరాబాద్ మెట్రో నగరంలో విద్యార్థులకు సాధారణ నెల పాస్ రూ.400 రూపాయలు ఉంటే దానిని రూ.600 రూపాయలుగా పెంచారు. మరియు మూడు నెలల




పాస్ రూ.1200 రూపాయల నుండి రూ.1800 రూపాయలకు పెంచడం అంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 11 లక్షల విద్యార్థులపై అదనపు భారాన్ని మోపడమే,నగరాలలో ఉదయం, సాయంత్రం రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల తలెత్తుతున్న ఇబ్బందుల్ని అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. బస్సులను పెంచమంటే బస్ చార్జీలు పెంచడం ప్రభుత్వ నీతిమాలిన చర్య. కాబట్టి పెంచిన అన్ని రకాల చార్జీలను వెంటనే తగ్గించాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి ఉచిత బస్ ప్రయాణం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో అన్ని బస్ డిపో ల ముందు ధర్నా లతో పాటుగా బస్ భవన్ ని కూడా ముట్టడిస్తాని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పిడిఎస్యు జిల్లా నాయకులు కుశంగా హరిశ్చంద్రప్రసాద్,కార్తీక్ లు పాల్గొన్నారు..

# అక్రమ షెడ్డు కు అండగా నిలిచింది ఎవరు..!



**- అధికారులకు మూటలు అందాయా..!**

**- వ్యాపారాలకు సైతం తీసుకోని అనుమతులు.!**

**కుత్బుల్లాపూర్ : జూన్ 14 (పీపుల్స్ న్యూస్)** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ షెడ్ల నిర్మాణం యదేచ్ఛగా జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వ్యాపార కార్యక్రమాలను కొనసాగించి లక్షల సంపాదించే వారు... ఒకవైపు మున్సిపల్, మరోవైపు , వారు నిర్వహించే వ్యాపారాలకు సంబంధించిన అనుమతులే తీసుకోకుండా నిర్మిస్తున్న సంఘటనలు. ఇక మహాదేవపురంలోని ప్రధాన రహదారికి అనుకొని ఓ భారీ షెడ్ నిర్మాణం జరుగుతుంది. సదరు నిర్మాణదారుడు ఇప్పటికే టౌన్ ప్లానింగ్ అధికారులకు పెద్ద ఎత్తున మూటలు చెల్లించినట్లు ఆయన సన్నిహితుల వద్ద ప్రచారం చేసుకుంటున్నాడు.

**తమక అందరూ తెలుసంటూ భీమా..!**

అక్రమ షెడ్యూల్ నిర్మిస్తే తప్పేంటి, తమ వ్యాపారాలు చేసుకోకూడదా.. తమకు కుత్బుల్లాపూర్ లో ఎంతో పలుకుబడి ఉందంటూ ప్రగల్భాలు పలుకుతున్న అక్రమార్కులకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మద్దతుగా నిలుస్తున్నారు అన్నది ప్రశ్నగా మిగులుతోంది. ఇంత బహిరంగంగా అక్రమ షెడ్యూలు నిర్మాణం చేసి అనేక టాక్స్ ల నుండి తప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ బాధ్యత కలిగిన అధికారులుగా అక్రమ షెడ్లపై ఎందుకు ఉక్కు పాదం మోపలేదని ప్రజల ప్రశ్నిస్తున్నారు. అసలు టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరుపై ప్రజల్లో విపరీతమైన విమర్శ ఉన్నప్పటికీ అందుకు తగ్గట్టుగానే వారు వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. బాధ్యత కలిగిన అధికారులైతే అక్రమ షెడ్లు, అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాల్సి ఉండగా తమకేం పట్టదన్నట్లు వ్యవహరిస్తూ.. అందిని కాడికి దండుకుంటున్నట్లు ప్రజల విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మహాదేవపురంలో ప్రధాన రహదారికి ప్రక్కన జరుగుతున్న అక్రమ షెడ్ పై అధికారులు చర్యలు తీసుకొని వారి ప్రభుత్వ బాధ్యతలను నెరవేర్చాలని ప్రజల కోరుతున్నారు.


పీపుల్స్ న్యూస్
www.peoplesnews.in
12 Jun 2025 - Page 5
అధికారులు ఆపినా..
ఆగని అక్రమ షెడ్డు.!
అక్రమ షెడ్డు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

# శాంతినగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం: కార్పొరేటర్ మెట్టు కుమార్

**పటాన్‌చెరు, జూన్ 13:** పటాన్‌చెవు డివిజన్ పరిధిలోని శాంతి నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం శాంతినగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ జామ్ కావడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుందని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. వెంటనే స్పందించిన ఆయన జీహెచ్ఎంసీ సిబ్బందిని పిలిపించి డ్రైనేజీ పూడికను తొలగించేలా చేశారు.



గురువారం ఉదయం కురిసిన భారీ వర్షానికి డ్రైనేజీలో చెత్తా, చెదారంతో పేరుకుపోయింది. దీంతో రోడ్లపై మురుగునీరు పారుతున్నది.

# రేషన్ కోసం గంటలతరబడి వెయిటింగ్. ఆందోళనలో లబ్ధిదారులు

**చిలిపిచెడ్, జూన్ 13:** మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలంలోని ఆయా గ్రామాల్లో రేషన్ బియ్యం కోసం లబ్ధిదారులు పడిగాపులు కాస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక్కొక్క లబ్ధిదారునికి మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ఒక్కో లబ్ధిదారుడు ఈపీడీఎస్ మిషన్‌పై ఆరుసార్లు వేలిముద్ర వేయాల్సి వస్తుంది. ఈ ప్రాసెస్ మొత్తం జరగడానికి చాలా సమయమే తీసుకుంటుంది. దీంతో రేషన్ కోసం వచ్చిన లబ్ధిదారులు గంటల తరబడి రేషన్ షాపుల వద్దే పడిగాపులు పడాల్సి వస్తుంది. ఇప్పుడే పిల్లలకు పాఠశాలలు, కాలేజీలు ప్రారంభమయ్యాయి. అలాగే గ్రామాల్లో వ్యవసాయ పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయి. ఇలాంటి తరుణంలో



రోజంతా రేషన్ షాపుల వద్ద ఎదురుచూ డటం వల్ల పనికి వెళ్లలేకపోతు న్నామని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై అధికారులు చర్యలు తీసుకుని, త్వరగా రేషన్ బియ్యం ఇచ్చేలా చూడాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# భార్య చివరి కోరికను తీర్చేందుకు వచ్చి.. తిరిగిరానిలోకాలకు.. అనాథలైన పిల్లలు

**అహ్మదాబాద్** ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం వందలాది కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఎంతో మంది తమ ఆప్తులను కోల్పోయి గుండెలు అవిసేలా విలపిస్తున్నారు. లండన్‌లో స్థిరపడ్డ ఓ భారతీయుడు తన భార్య చివరి కోరికను తీర్చేందుకు స్వదేశానికి వచ్చి తిరిగిరాని లోకాలకు చేరాడు. గుజరాత్ రాష్ట్రం అమ్రేలీ జిల్లాకు చెందిన అర్జున్‌భాయ్ మనుభాయ్ పటోలియా లండన్‌లో స్థిరపడ్డారు. తన భార్య, ఇద్దరు పిల్లలతో సంతోషంగా గడుపుతున్నారు. ఇంతలోనే అతడి భార్య భారతీబెన్ వారం రోజుల క్రితమే ప్రాణాలు కోల్పోయింది. ఆమె చనిపోయే ముందు తన అస్థికలను మాతృభూమిలో కలపాలని భర్తను కోరింది. ఆమె కోరిక మేరకు అర్జున్‌భాయ్ తన 4, 8 ఏళ్ల వయస్సు గల ఇద్దరు పిల్లల్ని లండన్‌లోనే వదిలి ఇటీవలే ఇండియాకు వచ్చాడు. వాడియాలో బంధువులతో కలిసి భార్య అస్థికలను నర్మదా నదిలో కలిపిన అర్జున్.. లండన్‌కు తిరుగు పయనమయ్యాడు. లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయానికి వెళ్లే ఎయిర్ ఇండియా విమానానికి టికెట్ బుక్ చేసుకున్నాడు. భార్య చివరి కోరిక తీర్చిన ఆనందంలో అతను ఫ్లైట్ ఎక్కాడు. అంతే నిమిషాల్లోనే ఆయన ప్రాణం



గాల్లోనే కలిసిపోయింది. అతను ప్రయాణించిన ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్‌లో కుప్పకూలిపోయింది. అతడి మృతితో ఇప్పుడు ఇద్దరు పిల్లలూ అనాథలయ్యారు. తల్లిని కోల్పోయిన దుఃఖం నుంచి బయటపడకముందే ఇప్పుడు ఊహించని ప్రమాదంలో తండ్రి కూడా మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న ఆ చిన్నారులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తల్లి, తండ్రిని కోల్పోయి అనాథలుగా మిగిలారు. మరోవైపు వారం రోజుల వ్యవధిలోనే ఇద్దర్ని కోల్పోయిన ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఎయిర్ ఇండియా కు చెందిన బోయింగ్ ఏ-171 విమానం 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో గురువారం మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయల్దేరింది. విమానం టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే ఓ హాస్పిటల్ హాస్టల్అస్థికలను మాతృభూమిలో కలపాలని భర్తను బిల్డింగ్‌పై కూలిపోయింది. విమానం కూలిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో అందులో ప్రయాణిస్తున్న 242 మంది ప్రయాణికుల్లో 241 మంది మరణించారు. ఒకే ఒక్కరు రమేశ్ విశ్వాస్ కుమార్ బుచర్వాడ(త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడి మృత్యుంజయుడిగా నిలిచారు.

# గిరిజన గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు కౌన్సిలింగ్



**కారేపల్లి, జూన్ 13 :** గిరిజన గురుకుల బాలుర కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల కొరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కారేపల్లి మండల పరిధిలోని గాంధీనగర్ కళాశాల ప్రిన్సిపాల్ గూగులోత్ హరికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల గిరిజన సంక్షేమ గురుకులాల్లో ఎంపీసీ, బైపిసి, సిఈసి, హెచ్ఈసిలతో పాటు ఒకేషనల్ గ్రూపుల్లో ఖాళీలను భర్తీ చేయుటకు ఈ నెల 16న భద్రాచలంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఐటీడీఏ పీఓ రాహుల్ ఆదేశాలతో ఆర్సిఓ బి.అరుణకుమారి పర్యవేక్షణలో ఈ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్పాట్ అడ్మిషన్ కొరకు కౌన్సిలింగ్ కు వచ్చే విద్యార్థిని, విద్యార్థులు టీసీ, ఎస్ఎస్సీ మెమో, స్టడీ కండక్ట్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు, 6 పాస్ ఫోటోలు వెంట తీసుకుని ఉదయం 9 గంటల కల్లా హాజరు కావాలని పేర్కొన్నారు.

# ఆషాఢ మాస బోనాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి: మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, జూన్ 13:** ఆషాఢ మాస బోనాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం నాడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిశారు. ఆషాఢ మాస బోనాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని పండుగలను అధికారికంగా నిర్వహించారని గుర్తుచేశారు.



ఆషాఢ మాస బోనాలు, క్రిస్మస్ పండుగ, రంజాన్ పండగలకు ప్రభుత్వం నిధులు కేటాయించడంతోపాటు ముస్లింలకు ఇఫ్తార్ విందుతోపాటు తోఫాలను అందజేశారని, ఆషాఢ మాస బోనాలకు ప్రత్యేక నిధులు క్రిస్మస్ పండుగకు క్రైస్తవులకు భోజనాలు, గిఫ్ట్ లను అందజేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆషాఢ మాస బోనాలకు అన్ని దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి పండగను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వికలాంగుల శస్త్ర చికిత్సలకు ప్రత్యేక చొరవచూపాలి: వికారాబాద్ కలెక్టర్

**వికారాబాద్, జూన్ 13 :** వైకల్యం కలిగిన వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయించినట్లయితే గౌరవప్రదమైన జీవితాన్ని ఇచ్చిన వారమవుతామని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఆకర్ ఆశ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికారాబాద్, పూడూర్ మండలాలకు చెందిన వైద్యాధికారులు, ఐసీడీఎస్ సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు ముందస్తు వైకల్య పరీక్షలు నిర్వహించడంపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ.. గ్రామాల్లో పుట్టుకతోనే కాకుండా ఇతరత్రా కారణాల వల్ల వైకల్యం పొందిన వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయించడానికి ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. వైకల్యం కలిగిన వారిని గుర్తించి ఉచిత శస్త్ర చికిత్సలు చేయించడం మనందరం అదృష్టంగా భావించాలని కలెక్టర్ తెలిపారు. శస్త్ర చికిత్సల సందర్భంలో ఉచిత భోజన, రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. చికిత్సలు చేసేందుకు వీలుగా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకునే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు . వైకల్యం ఉన్నవారికి శస్త్ర చికిత్సలతో పాటు ప్లాస్టిక్ సర్జరీలు కూడా ఉచితంగా చేయడానికి ముందుకు వచ్చిన ఆకర్ ఆశ చారిటబుల్ ట్రస్ట్ ను కలెక్టర్ అభినందించారు.



# చౌటుప్పల్‌లో సర్వీస్ రోడ్డు పనులు చేపట్టాలని సీపీఐ నిరసన

**చౌటుప్పల్ , జూన్ 13 :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిన సర్వీస్ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత 4 నెలల క్రితం పనులు చేపట్టి నేటికి పూర్తి చేయడం లేదన్నారు. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నూతనంగా నిర్మిచిన డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపించి వాహనాలు వెళ్లితే కూలుతున్నట్లు మండిపడ్డారు



.వానాకాలంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చౌటుప్పల తక్షణమే కాంట్రాక్టర్లు త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, మున్సిపాలిటి కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, నాయకులు ఉడుత రామలింగం, కొండూరి వెంకటేశ్, టంగుటూరి రాములు, బోయ మంకులు, బెదరకోట యాదయ్య, యు.నర్సింహ్మా, రేగొండ భిక్షపతి, ఏ.శ్రీను పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గం: కేటీఆర్

**మాదాపూర్, జూన్ 13:** మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో అమృత సంకల్ప్ పేరుతో ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మానసిక అనారోగ్యాన్ని కేవలం అనారోగ్య సమస్యగా మాత్రమే కాదని, వెల్‌నెస్ లెన్స్ ద్వారా కూడా చూడాలని అన్నారు. ఈ మార్పునకు నాయకత్వం వహించడానికి డాక్టర్ సురేంద్ర ముందుకు రావడం ప్రశంసనీయమని కొనియాడారు. దీర్ఘకాలిక భావోద్వేగ స్థితిస్థాపకతను పెంపొందించడంతో పాటు మానసిక అనారోగ్యానికి చికిత్స చేసే క్లినిక్ యొక్క సమగ్ర విధానాన్ని ఆయన ప్రశంసించారు. మీ క్లినిక్ పిల్లలు, పెద్దలు, వృద్ధులకు క్రమబద్ధమైన సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు. దీంతో ఒత్తిడి, ఆందోళన, నిరాశ, సంబంధ సమస్యలు, ఓసీడీ, వ్యసనంతో పాటు మరింత తీవ్రమైన పరిస్థితులతో సహా విస్తృతశ్రేణి సమస్యలను పరిష్కరిస్తుందని అన్నారు. మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంతో పాటు ముఖ్యమైనదని కేటీఆర్ అన్నారు‘ ఒక మంచి ఆలోచనతో డాక్టర్ సురేంద్ర, శిరీష, విజయలక్ష్మి కలిసి మాదాపూర్‌లో ఈ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రస్తుతం ఉన్న జీవనశైలి వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం




కూడా అత్యంత ముఖ్యమైనదిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడుతోంది. కేవలం శారీరక బాధలు మాత్రమే కాకుండా, మానసిక రుగ్మతలు, సమస్యల విషయంలో కూడా ప్రజలు అవసరమైన వైద్యుల సహాయాన్ని పొందాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సందర్భంలో ఈ రోజు ప్రారంభించిన ఈ తరహా సౌకర్యాలు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అనేక మానసిక సమస్యలను తల్లిదండ్రులకు, స్నేహితులకు చెప్పుకునే పరిస్థితి లేకపోవడం వల్ల%ॉ% మానసిక నిపుణులు, మానసిక వైద్యుల సహకారంతో స్వాంతన పొందే అవకాశం కలుగుతుంది. మానసిక సమస్యలకు చికిత్స తీసుకోవడం అనేది అవమానకరం కాదనే విషయాన్ని సమాజం అర్థం చేసుకోవాలి. దీనిపై ఉన్న నెగటివ్ అభిప్రాయం మారాల్సిన అవసరం ఉంది.’ అని కేటీఆర్ అన్నారు. మానసిక సమస్యల కారణంగా చాలామంది ఆత్మహత్య లాంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని.. ప్రాణం కోల్పోవడం కంటే మానసిక చికిత్స తీసుకోవడం ఎంతో సులభమనీ విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. దేశంలో అనేక మందిని బాధిస్తున్న షుగర్ వ్యాధికి ప్రధాన కారణం ఒత్తిడి అనే విషయం చాలామందికి తెలియదని ఈ తరహా మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ఇలాంటి క్లినిక్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. అమృత సంకల్ప్ మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, సమాజానికి తిరిగి ఇవ్వడం నా మార్గం అని డాక్టర్ సురేంద్ర అన్నారు. అమృత సంకల్ప్‌ను ప్రత్యేకంగా నిలబెట్టేది 360 డిగ్రీల మోడల్ సంరక్షణని చెప్పారు. టెక్ ఎనేబుల్డ్ మెంటల్ హెల్త్ కంపెనీ అయినా అవికతో కలిసి క్లినిక్ వర్చువల్ రియాలిటీ ఆధార్ చికిత్స, టెలి థెరఫీ, యాప్ ఆధారిత ఫాలో అప్ లు, నిపుణులచే రూపొందించబడిన కస్టమైజ్డ్ థెరఫీ ప్లాన్లను అందిస్తుందని పేర్కొన్నారు. అమృత సంకల్ప్ అనేది కేవలం ఒక క్లినిక్ మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, ఎలా పరిష్కరించాలి అనే దానిని పునర్నిర్మించడానికి ఇది ఒక ఉద్యమం అని తెలియజేశారు.

# విద్యుత్ షాక్ తో యువకుడి మృతి.. తిమ్మాపూర్ గ్రామంలో విషాదఛాయలు

**తిమ్మాపూర్, జూన్ 13:** విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన ఘటన తిమ్మాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన న్యాలం హరీష్ (35) తన ఇంటి వద్ద సంపుకున్న మోటార్ రిపేర్ రావడంతో శుక్రవారం ఉదయమే మరమ్మతులు చేస్తున్నాడు. ఈ క్రమంలో మోటార్కు వైరు తగలడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు కాపాడే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. హరీష్ కు భార్య దివ్య, బిడ్డ శ్రీహిత, కొడుకు అక్షయ్ అనే చిన్నపిల్లలు ఉన్నారు. కష్టపడి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న హరీష్



ఆకస్మాత్తుగా మరణించడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మితిమీరిన ట్రంపరితనం !


ట్రంప్ కాలుమోపి అప్పుడే ఆరునెలలు కావస్తోంది. ఈ ఆరు నెల్లలో అమెరికా పతననానికి పునాదులు వేశాడనే చెప్పాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో చేస్తున్న చేష్టలు వెగటు పుట్టిస్తున్నాయి. ఎంతగా అంటే అమెరికన్‌లే ట్రంప్‌ను ఏకి పడేస్తున్నారు. అధ్యక్షుడి చర్యలను ఈసడించుకుంటున్నారు. చివరకు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ఇలా లాస్‌ఎంజిల్స్‌లో ఆందోళనలు పరాకాష్టకు చేరిన నిరసనలుగా చూడాలి. వారిపై మిటిటరీని ప్రయోగించడం, విదేశీ హస్తం ఉందని చెప్పడం, ట్రంప్ చేతగాని పాలనకు నిదర్శనంగా చూడాలి. అమెరికాలో ఎప్పటినుంచో వలసవ చ్చి అకడే కూలీనాలీ చేసుకుంటున్న వారిపై దాష్టీకం ప్రదర్శించడం ట్రంప్‌కే చెల్లింది. నిజానికి వారు లేకుంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది. ఇతర దేశాల ప్రజలు చెమటోడ్చి అమెరికా ఆర్థికవ్యవస్థను నిలబెడుతున్నారు. ఇది ట్రంప్ గమనించక పోవడం దౌర్భాగ్యం. ట్రంప్ 'ప్రాజెక్టు 2025' పేరుతో అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల్లో భాగంగా అధికారంలోకి రాగానే అనేక అంశాల్లో వేలు పెడుతూ పోతున్నాడు. తనకు తోచిన నిర్ణయాన్ని ప్రకటి స్తున్నాడు. ఇతర దేశస్తలను పురుగుల్లాగా చూస్తున్నాడు.. అక్రమంగా వలస వచ్చిన వారిని స్వదేశాలకు పంపాలి. లేకపోతే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని ఇచ్చిన ఆదేశాలతో లాస్ ఏంజల్స్ నగరం ఇప్పుడు ఆందోళనలతో అట్టుడుకుతోంది. కొద్ది రోజులుగా అక్రమ వలసదారుల పేరుతో కొంత మందిని అరెస్టు చేసి జైల్లో పెట్టటంతో వారంతా వీధుల్లోకి వస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు ట్రంప్ సర్కార్ మిలిటరీని దింపింది. వలసదారులు శత్రు దేశాల మాదిరి లాస్ ఏంజల్స్‌ను ఆక్రమించుకున్నట్లుగా చిత్రించి నగరాన్ని విముక్తి చేయాలని ట్రంప్ ఆదేశించడం అవివేక చర్య తప్ప మరోటి కాదు. ఆ రాష్ట్ర గవర్నరే దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాడు.. అక్రమ వలసదారులుగా చెబుతున్నవారు అమెరికాలో కోట్లాది మంది ఉన్నారు. అక్కడ తలెత్తిన ఆర్థిక, ఉపాధి సమస్యలను పరిష్కరించటంలో విఫలమైన పాలకులు వలస వచ్చిన వారే అన్నింటి కీ కారణమంటూ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారు. కాకపోతే ఈ విషయంలో ట్రంప్ ముందున్నాడు. అక్రమ వలసదారులను ఏరివేసే పేరుతో ఇమ్మిగ్రేషన్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది నగరమంతటా వందలాది మందిని



అరెస్టు చేయటాన్ని జనం నిరసిస్తున్నారు. వీధుల్లోకి వచ్చి ఆందోళనలకు దిగారు. తమ అధికారాన్ని అతిక్రమించి మిలిటరీని దించటాన్ని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ న్యూసమ్ కోర్టులో సవాలు చేశాడు. వెనక్కు తగ్గేది లేదని ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ మరింతగా రెచ్చగొడుతూ ప్రకటించాడు. విదేశీ వ్యతిరేకత, ఉన్మాదాలను రెచ్చగొడుతున్నారు. కేవలం నిరసన ప్రదర్శనలు జరిగిన వెంటనే ట్రంప్ తీసుకున్న ఈ అసాధారణ చర్య ఏ పరిణామాలకు దారితీస్తుందో చూడాల్సి ఉంది.ట్రంప్ తీరుతో ప్రస్తుతం లాస్ ఏంజల్స్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. అణచివేత ఏ రూపం తీసుకుంటుందో, దానికి ప్రతిఘటనలో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. నిజానికి చౌకగా పని చేయించుకొని లాభాలు పొందేందుకు అమెరికా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, వ్యవసాయ క్షేత్రాల వారు వలసలను ప్రోత్సహించారు. చట్టబద్ధం గా వచ్చిన వారితో పాటు అక్రమంగా వచ్చిన వారిని చూసీచూడనట్లు అధికార యంత్రాంగం వ్యవహరించింది. అయితే వీరంతా చెమటోడ్చడం వల్లనే అక్కడి ప్రగతిరథచక్రాలు కదులుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో వారి పాత్ర తక్కువేమీ కాదు. వ్యవసాయం, సేవారంగం, నిర్మాణ రంగాలలో వారు కీలక పాత్ర పోషిస్తు న్నారు. ఇలాంటి వారివల్ల లాభాలు పొందుతున్న వారు మాత్రంకిమ్మనడం లేదు. వీరు వెళ్లిపోతే ఆయా పనులు చేసేందుకు అమెరికాలో ఒక్కరంటే ఒక్కరుకూడా మిగలరు. కరోనా తరువాత ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు, ద్రవ్యోల్బణం తగ్గటానికి వలస కార్మికులు తోడ్పడ్డారని డాలస్ ఫెడరల్ రిజర్వుబ్యాంకు అధ్యయనం తెలిపింది. అమెరికాలో పుట్టి పెరిగిన వారు ఉద్యోగ విరమణ చేయటం, జననాల రేటు తగ్గిన కారణంగా 2019-21 మధ్య 20 లక్షల మంది కార్మికులు తగ్గినట్లు, రానున్న పది సంవత్సరాలలో వలస కార్మికులు లేకపోతే వివిధ రంగాలలో ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో ఈ పరిణామం తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరికలు వెలువడ్డాయి. రానున్న సంవత్సరాల్లో వంట, ఇంటి పనివారు, డ్రైవర్లు, ఆరోగ్య, వ్యక్తిగత సంరక్షణ వంటి పనులు చేసేందుకు డిమాండ్ పెరగనుందని చెబుతున్నారు.వలస వచ్చిన వారి కారణంగానే స్థానికులకు అందాల్సిన సౌకర్యాలకు కోత పడుతున్నదని కొందరు సర్వేలు, బడ్జెట్ల పేరుతో రెచ్చగొట్టేందుకు పూనుకున్నారు. వలస వచ్చిన వారి గృహ వసతి కోసం న్యూయార్క్ వంటి నగరాల్లో బడ్జెట్ కేటాయింపులు చేస్తూ ఇతరులకు కోత పెడుతున్నారని చిత్రిస్తున్నారు. నిజానికి పైన చెప్పుకున్నట్లుగా వలస వచ్చిన వారి నుంచి వచ్చే రాబడితో పోల్చుకున్నపుడు ఇవి పెద్ద మొత్తాలేమీ కాదు. వారు పని చేస్తున్న పరిశ్రమలు, వాణిజ్య, వ్యవసాయ రంగాల నుంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం పన్నులు మరొక రూపంలో అదనంగా నిధులు సేకరించటాన్ని ఎవరూ తప్పుపట్టరు. కానీ వారికి నానాటికీ మరిన్ని రాయితీలు ఇస్తున్నారు తప్ప అదనపు రాబడికి పూనుకోవటం లేదు. తక్కువ వేతనాలకు పని చేసే నైపుణ్యం అంతగా అవసరం లేని కార్మికులు ఇప్పుడు అమెరికాకు అవసరమని తెలిసినప్పటికీ ట్రంప్ వారి మీద దాడి ప్రారంభించాడు. లా÷- ఏంజిల్స్ భగ్గుమనడానికి కారణం కూడా ఇదే. ఎప్పుడో ఏళ్ల క్రితం వచ్చి అమెరికానే తమదేశంగా స్థిరపడిపోయిన వారిపై దాడి చేయడం దారుణం కాక మరోటి కాదు. వారు లేకుంటే ఏ పనీ నడవదని ట్రంప్‌కు కూడా తెలుసు.

## రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం అరుదు

- **టేకాఫ్ కాగానే ప్రమాదానికి అదే కారణం**
- **బ్లాక్‌బాక్స్ ఆధారంగా ప్రమాద కారణాల విశ్లేషణ**




**అహ్మదాబాద్,జూన్13:** గుజరాత్ రాష్ట్రంఅహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలి 241 మంది ప్రాణాలు కోల్పోవడం దేశాన్ని దిగ్భ్రమలో ముంచింది. ఎందుకిలా జరిగిందన్న విశ్లేషణలు మొదలయ్యాయి. విమానానికి ఉన్న రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం అన్నది అరుదైన విషయంగా పలువురు నిపుణులు భావిస్తున్నారు. అదికూడా టేకాఫ్ అయిన నిముషాల్లోనే జరగడం వంది అరుదని చెబుతున్నారు. ఇంజన్‌లో సాంకేతిక సమస్య వల్లే అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. విమానానికి ఉన్న రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం వల్ల ప్రమాదం జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు.ఒక ఇంజన్‌లో సాంకేతికంగా లోపం వస్తే మరో ఇంజిన్‌తో విమానం నడుస్తుంది. కానీ గురువారం జరిగిన అహ్మదాబాద్ ప్రమాద సంఘటనలో రెండు ఇంజన్లు ఫెయిల్ కావడంతో ప్రమాదం జరిగిందని అంటున్నారు. ఇదో అరుదైన ఘటనగా వారు చెబుతున్నారు. ఇలాంటి సందర్భాలు తక్కువని భావిస్తున్నారు.రెండు ఇంజన్లకు ఇంధనం అందకపోవడం వల్ల ఒక్కసారిగా కుప్పకూలి పోయి ఉంటుందని అన్నారు. టేకాఫ్ అయిన క్షణాల్లోనే విమానానికి సిగ్నల్ వ్యవస్థ కట్ అయిందని... ఇంధనం కూడా అందలేదని అందుకే విమానం కూలిందని అన్నారు. విమాన ప్రమాదాలను మూడు రకాలుగా చూస్తారు. పక్షులు ఢీ కొట్టినా , వాతావరణం ప్రతికూలంగా ఉన్నా, టెక్నికల్ ఎర్రర్ వచ్చినా ప్రమాదాలు జరుగు తుంటాయి. దేశంలో ఇప్పటి వరకు రెండు ఇంజన్లు ఫెయిల్ అయ్యి ప్రమాదం జరగడం ఇదే మొదటిసారి. బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేస్తే కెప్టెన్, పైలెట్ ఏం అలర్ట్ ఇచ్చారో తెలుస్తుంది. కెప్టెన్ మే డే అని అలర్ట్ అయితే ఏటీసీకి అందజేసినట్లు తెలుస్తోంది. రెండు ఇంజన్లు ఫెయిల్ అయినప్పుడు ఏటీసీ కూడా ఏమీ చేయలేదు . ఏటీసీ కేవలం సిగ్నల్ వ్యవస్థతో పాటు అబ్జర్వేషన్‌ను మాత్రమే చేయగలదని చెప్పుకొచ్చారు. 787 డ్రీం లైనర్ విమానం అత్యంత పటిష్టమైనదన్నారు. టెక్నికల్ సమస్యలు తక్కువగా వస్తాయన్నారు. గత 11 ఏళ్లుగా ఈ విమానం సేవలు అందిస్తోంది. కానీ తాజాగా జరిగిన ప్రమాదంలో మాత్రం 787 డ్రీమ్ లైనర్ కూడా ఫెయిల్ అయింది. నిజానికి విమానం బయలుదేరడానికి ముందు టెక్నికల్ సిబ్బంది తనిఖీలు చేస్తారు. వారు ఎలాంటి ఎర్రర్‌ను గుర్తించకపోవడం అన్నది అనుమానాలకు తావిస్తోంది. అందుకే అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై బ్లాక్ బాక్స్ డీకోడ్ చేస్తే అసలు విషయం తెలుస్తుందని నిపుణులు అంటున్నారు. బ్లాక్ బాక్స్‌లో కేవలం పైలట్, కో పైలట్ మాత్రమే వాయిస్ రికార్డు అవుతాయి తప్ప.. ప్రయాణికుల వాయిస్‌లు రికార్డ్ కావు. పైలెట్, కో పైలట్ ప్రయాణికులకు ఏదైనా అలర్ట్ చేసినా, సూచనలు చేసినా అవి రికార్డు అయ్యే ఛాన్స్ ఉంటుది. బ్లాక్ బాక్స్ అనేది మంటల్లో కాలిపోకుండా ఉండే విధంగా దాన్ని రూపొందిస్తారు.

## చింత జీవితాన్ని దహిస్తుంది ! (ఆధ్యాత్మికం )

తిరుమల,జూన్13(ఆర్ఎన్ఎ): చిత..చింతలో కేవలం సున్నా మాత్రమే తేడా. కానీ చితి మనిషిని దహనం చేస్తే..చింత జీవితాన్ని దహించేస్తుంది. అందువల్ల చింత కలిగివుంటే అది జీవితాన్ని నిలువెల్లా దహిస్తూనే ఉంటుంది. అందుకే ఏ కార్యమైనా సులువుగా పూర్తి కాదు. కార్యాన్ని పూర్తి చేసేందుకు సంకల్పంతో పాటుఓపికా, లక్ష్యం కూడా అవసరం. పని కాకున్నా చింతించకుండా దానిని సాధించేందుకు దృష్టి పెట్టాలి. భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలుపరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలను కొంటే ఆ శుభకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శుభకరం. ఈ క్షణం ఎలా ఉపయోగించు కొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావాలి. కానీ ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచి పోతుంది. గంటలు గడచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే! అందువల్ల కార్యం ఏదైనా వెంటనేచేసే అలవాటు చేసుకోవాలి. వాయిదా పద్ధతి సరికాదు. చింతించం కూడా అంతమంచిదీ కాదు.



## ఆరోపణలపై దృష్టి పెట్టని ఇసి




మహారాష్ట్రలో 2024 అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో బయటపడిన లోపాలపై లోక్‌సభ విపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇబ్బందికరమైన ప్రశ్నలను లేవనెత్తారు. అవి నిర్దిష్టమైన అంశాలు సాధారణ ఎన్నికలకు, అసెంబ్లీ ఎన్నికలకు మధ్య ఓటర్ల జాబితాలో అసాధారణంగా ఓటర్లు పెరగడం, పోలింగ్ రోజు సాయంత్రం 5 గంటల తరువాత ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటు వేయడం, పోలింగ్ ప్రక్రియకు సిసిటివి అనుసంధానం నివారిస్తూ 1961నాటి ఎన్నికల నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సవరించడం, ఈ అంశాలపై రాహుల్ ప్రశ్నలు లేవనెత్తారు. 2024 లోక్‌సభ, శాసనసభ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లోనే మహారాష్ట్రలో 41 లక్షల మంది కొత్త ఓటర్లు చేరడంపై రాహుల్ ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ఇది అద్భుతమైన పెరుగుదల అని ఆయన పరిశీలనా పరంగా వ్యాఖ్యానించారు.ఈ ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ సూటిగా సమాధానం చెప్పలేక ప్రతివిమర్శలు చేస్తోంది. వాస్తవంగా పరిశీలిస్తే 2019 శాసనసభ ఎన్నికల్లో మహారాష్ట్రలో నమోదైన ఓటర్ల సంఖ్య 8.98 కోట్లు అని, ఇది 2024 మేలో జరిగిన లోక్‌సభ ఎన్నికల నాటికి 9.29 కోట్లకు పెరిగిందని ఎన్నికల కమిషన్ ధ్రువీకరించింది. 2024 నవంబర్ శాసనసభ ఎన్నికల నాటికి ఈ సంఖ్య 9.70 కోట్లకు పెరిగింది. ఐదేళ్లలో 31 లక్షలు పెరిగితే కేవలం ఐదు నెలల్లో 41 లక్షలు పెరగడం ఆలోచించాల్సిందే. 2024 లో మహారాష్ట్రలో సగటున గంటకు 58 లక్షల మంది ఓటర్లు తమ ఓట్లను వేశారని ఎన్నికల కమిషన్ పేర్కొంది. దీని ప్రకారం చివరి రెండు గంటల్లోనే 116 లక్షల మంది ఓటర్లు ఓటు వేసి ఉండేవారు. అప్పుడు 76 లక్షల మంది ఓటర్ల పెరుగుదలపై పూర్తిగా నమ్మకం కుదిరేది. కానీ ఓటర్ల సంఖ్య పెరుగుదల రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతిగా లేదు.2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఎక్కడైతే బలహీనంగా కనిపించిందో ఆ 85 నియోజకవర్గాల్లోని 12,000 బూత్‌ల్లో ఈ పెరుగుదల కేంద్రీకృతం కావడం అనుమానాలకు తావిస్తోంది. ఐదు నెలల్లో ఓటర్ల సంఖ్యలో ఈ అసాధారణ పెరుగుదల ఎలా జరిగిందో కనుగొనడం ఎన్నికల కమిషన్ బాధ్యత. ఇది ఎన్యూమరేటర్లు తమ పనిని అంకిత భావంతో చేయలేదని స్పష్టమవుతోంది. ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని కూడా రాహుల్ తప్పు పట్టారు. సెలెక్షన్ ప్యానెల్‌లో చీఫ్ జస్టిస్ కూడా భాగంగా ఉండాలని సిఫార్సు చేస్తూ 2023లో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పును కేంద్రం బేఖాతరు చేయడం రాహుల్ ఆక్షేపించారు. గతంలో ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల పనితీరుపై బిజెపి, కాంగ్రెస్‌లతో సహా రాజకీయ పార్టీలు ఫిర్యాదులు చేశారు.పరిపాలన, సాంకేతిక భద్రతా చర్యలకు సంబంధించి పరిగణనలోకి తీసుకుంటే చాలా ఫిర్యాదులు పరిశీలనకు నిలబడలేదు. కాంగ్రెస్ ఇప్పుడు ఎన్నికల ప్రక్రియపై దృష్టి కేంద్రీకరించింది. ఎత్తి చూపించిన ప్రాథమిక సమస్యలను ఎన్నికల కమిషన్ పరిష్కరించవలసి ఉంది. సాధారణ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో నమోదైన ఓటర్ల జాబితాలను పరిశీలిస్తే అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగినట్టు ప్రాథమిక విశ్లేషణలో బయటపడింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొత్త ఓటర్లు చాలా ఎక్కువగా నమోదయ్యారు. సాధారణ ఎన్నికల తరువాత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేవలం ఆరు నెలల్లోనే 39 లక్షల మంది కన్నా ఎక్కువ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారు. ఇదే విధంగా 2014 లోనూ కనిపించింది. దాదాపు 4 మిలియన్ ఓటర్లు పెరగడం భారీ సంఖ్యే. ఈ నేపథ్యంలో జాబితాల పరిశీలనకు ఎన్నికల కమిషన్ ముందస్తుగానే మెషిన్ రీడబుల్ డేటా విడుదల చేయాలి.సాయంత్రం 5 గంటల తరువాత ఓటర్ల సంఖ్య అమాంతంగా, అసాధారణంగా పెరిగిపోయిందన్న వాదన వినిపిస్తుంటే, ఎలక్షన్ కమిషన్ డేటా మాత్రం మహారాష్ట్రలో సాయంత్రం 5 గంటల తరువాత ఓటర్ల సంఖ్య చెప్పుకోదగినంతా పెరగలేదని చెబుతోంది. ఎన్నికల కమిషన్ యాప్ నుంచి వెలువడిన ఈ తాత్కాలిక ఓటింగ్ సంఖ్య మొత్తం పూర్తిగా కచ్చితమని చెప్పలేం. మనుషులు నమోదు చేసిన సంఖ్యపైనే ఇవి ఆధారపడి ఉంటున్నాయి.

## 'నాన్నా.. పైలట్ ఉద్యోగం మానేసి నిన్నే చూసుకుంటా..'

# తండ్రికి మాటిచ్చిన పైలట్ సుమిత్.. ఇంతలోనే ఘోరం

**గుజరాత్** ఘోర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన 2 నిమిషాల్లోనే కుప్పకూలింది. గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ దుర్ఘటనలో 241 మంది విమాన ప్రయాణికులు సహా మొత్తం 265 మంది మృతి చెందారు.ఈ దుర్ఘటన వందలాది కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. తమ వారిని కోల్పోయిన బంధువులు ఈ విషాద ఘటనను తలచుకుని బోరున విలపిస్తున్నారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఫ్లైట్ కెప్టెన్ సుమిత్ సబర్వాల్ చివరి మాటలను తలచుకొని ఆయన వృద్ధ తండ్రి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఫ్లైట్ లండన్ బయల్దేరే ముందు సుమిత్ తనకు ఫోన్ చేసి మాట్లాడినట్లు ఆయన తెలిపారు. లండన్ వెళ్లాక మళ్లీ ఫోన్ చేస్తానని చెప్పాడని, ఇంతలోనే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడంటూ బోరున విలపించారు.ప్రమాదం జరిగిన



అనంతరం శివసేనకు చెందిన ఎమ్మెల్యే దిలీప్ లాండే గురువారం రాత్రి ముంబై శివారులోని పోవై ప్రాంతంలో ఉన్న సుమిత్ ఇంటికి వెళ్లారు. అక్కడ ఆయన తండ్రిని కలిసి ఓదార్చారు. రెండేళ్ల క్రితం సుమిత్ తల్లి మరణించడంతో.. 80 ఏండ్ల తండ్రి బాగోగులు అతడే చూసుకుంటున్నాడు. సుమిత్ ఉద్యోగ రీత్యా పలు ప్రాంతాలకు వెళ్తుండగా.. ఇంట్లో అతని తండ్రి ఒక్కరే ఉంటున్నారు. దీంతో కొన్ని రోజుల క్రితం వయోభారంతో బాధపడుతున్న తన తండ్రికి 'నాన్నా.. పైలట్ ఉద్యోగం మానేసి ఇక నిన్నే చూసుకుంటా' అని సుమిత్ మాటిచ్చాడు. ఇంతలోనే ఈ ఘోరం జరిగిపోయిందంటూ తన కుమారుడు చెప్పిన మాటలను తరలచుకుని ఆ తండ్రి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కాగా, సుమిత్ సబర్వాల్‌కు 8,200 గంటల పాటు విమానం నడిపిన అనుభవం ఉంది.

# ఆర్థిక భారం మోయలేం.. ట్రాక్టర్ తాళాలను ఎంపీవోకు అందజేసిన పంచాయతీ సెక్రటరీలు

**మంచిర్యాల జిల్లా** ఇక మేము ఈ ఆర్థిక భారాన్ని మోయలేం.. రూ. లక్షల్లో అప్పులు తెచ్చి పంచాయతీలను నడిపిస్తున్నం. తెచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక మనోవేదనకు గురవుతున్నం. పారిశుద్ధ్య ట్రాక్టర్ల డీజిల్‌తోపాటు ఇతర ఖర్చులకు ఎవరూ అప్పులు ఇవ్వడం లేదు' అంటూ పంచాయతీ కార్యదర్శులు చేతులెత్తేశారు. ఇప్పటికే సిద్దిపేట, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, భద్రాద్రి జిల్లాల్లోని పలువురు పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ల తాళం చెవులను అధికారులకు అప్పగించగా.. తాజాగా మంచిర్యాల జిల్లా చెన్నూరు పంచాయతీ కార్యదర్శులు కూడా ట్రాక్టర్ తాళాలను ఎంపీడీవోకు అందజేశారు.తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జేఏసీ పిలుపుమేరకు.. చెన్నూరు మండలంలోని కిష్టంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి చెన్న మధుకర్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కలిసి ట్రాక్టర్ల తాళాలను ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో



అజ్మత్‌కు అందజేశారు. గ్రామాల్లో ఆర్థికపరమైన పనులను నిలిపివేస్తున్నామని ఒక మెమొరాండం అందజేశారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లు..1) గ్రామ పంచాయతీలకు సంబంధించిన పెండింగ్ చెక్కులను వెంటనే క్లియర్ చేయాలి.2) గ్రామపంచాయతీ నిర్వహణ లో భాగంగా ట్రాక్టర్ డీజిల్ ఖర్చులకు, తాగునీటి నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ ఇతర ఖర్చుల నిధులను విడుదల చేయాలి3) రాష్ట్రంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను కన్వర్ట్ చేయాలి. ను పూర్తిగా రద్దు చేయాలి.4) జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల విధి నిర్వహణ కాలాన్ని సర్వీస్‌గా పరిగణించాలి.5) గ్రామ పంచాయతీ సాధారణ నిధులను (జనరల్ ఫండ్) ట్రెజరీ అనుసంధానం నుంచి తొలగించాలి.

# తెలంగాణను కేసీఆర్ అప్పులమయంగా మార్చారు: కూనంనేని

**సిద్దిపేట జిల్లా:** సంపన్నమైన తెలంగాణ రాష్ట్రాన్నికాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి అప్పుల రాష్ట్రంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్చారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. తెలంగాణలో కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఇంజనీర్స్‌దే పాత్ర ఉందని తమకు ఏం తెలియదని అనడం సరికాదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతోందని విమర్శించారు కూనంనేని సాంబశివరావు.సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి ఇవాళ(శుక్రవారం) 14వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా చాలా అంశాలపై చర్చ జరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రజలకు హామీలు నెరవేరుస్తామని పార్టీలు మభ్య



పెట్టవద్దని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రుణమాఫీ పూర్తిగా ఇచ్చినట్లు చెబుతూ చేతులు ఎత్తేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టుల కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు కూనంనేని సాంబశివరావు.బీఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయొద్దని కూనంనేని సాంబశివరావు కోరారు. ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం ప్రభుత్వం పెయిల్ అయిందని విమర్శించారు. మాజీ సీఎం ఈ ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఆర్థికంగా జర్మనీని దాటినట్లు చెబుతూ కేంద్రం అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతోందని ధ్వజమెత్తారు. అనేక మంది చాలీచాలని జీతాలతో అర్ధాకలితో చాలామంది ఉన్నారని చెప్పారు కూనంనేని సాంబశివరావు.విద్య, వైద్యపరంగా మనం 126వ స్థానంలో ఉన్నామని కూనంనేని సాంబశివరావు వివరించారు. ప్రజలను చైతన్యం చేయడంలో సీపీఐ తన కర్తవ్యాన్ని నిర్వహిస్తోందని ఉద్ఘాటించారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలను 5లక్షల మందితో నిర్వహిస్తామని ప్రకటించారు. కేంద్రప్రభుత్వం ఉగ్రవాదులతో చర్చల కోసం సిద్ధంగా ఉన్నది కానీ నక్సలైట్లతో చర్చలకి ఎందుకు ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# తెలంగాణలో పేలుడు కలకలం ఇద్దరికి తీవ్రగాయాలు

**రంగారెడ్డి:** రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అత్తాపూర్ పెట్రోల్ బంక్‌లో ఇవాళ( శుక్రవారం) పేలుడు సంభవించింది. మెట్రో పిల్లర్ నెంబర్-136 దగ్గర పెట్రోల్ బంక్‌లో ఈ పేలుడు చోటుచేసుకుంది. వెల్డింగ్ చేస్తుండగా నిప్పురవ్వలు పెట్రోల్ ట్యాంక్‌లో పడటంతో ఈ ఘటన జరిగింది. స్థానికులు భయాందోళనకు గురై పరుగులు తీశారు. ఈ ఘటనతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా దద్దరిల్లిపోయింది. క్షణాల్లోనే పేలుడు సంభవించి ఆ ప్రాంతమంతా పొగతో నిండిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో గాయపడిన ఇద్దరూ వెల్డింగ్ పనులు చేస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. గాయపడిన వారి వివరాలు ఇంకా తెలియరాలేదు. తక్షణమే స్థానికులు అంబులెన్స్‌కి సమాచారం అందించారు.



గాయపడిన వారిని స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు.ఈ ప్రమాదం జరగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాద స్థలానికి ఫైర్ సిబ్బంది, పోలీసులు చేరుకున్నారు. మంటలను ఫైర్ సిబ్బంది ఆర్పివేశారు. పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. పేలుడు జరగడంతో స్థానికులను దూరంగా పంపించి వేస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. సమయానికి ఫైర్ సిబ్బంది స్పందించకపోతే పెట్రోల్ స్టేషన్ పూర్తిగా దగ్ధమయ్యేదని, పక్కనున్న భవనాలకు మంటలు వ్యాపించి భారీ ప్రాణనష్టం జరిగి ఉండేదని స్థానికులు అంటున్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రాణాలతో ఎలా బయటపడ్డానో నాకే తెలియదు

## విమాన ప్రమాదంపై మృత్యుంజయుడు


**గుజరాత్** రాష్ట్రంలో ఘోర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అహ్మదాబాద్‌లో కూలిపోయిన ఎయిర్ ఇండియా బోయింగ్ ఏ-171లో ప్రయాణిస్తున్న 242 మందిలో 241 మంది మరణించారు. అయితే, ఒకే ఒక్కరు రమేశ్ విశ్వాస్ కుమార్ బుచర్వాడ(త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడి మృత్యుంజయుడిగా నిలిచారు. ప్రస్తుతం అతను అహ్మదాబాద్‌లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలను మీడియాతో పంచుకున్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడటం ఇప్పటికీ ఆశ్చర్యంగానే ఉందన్నారు.'నేను ప్రమాదం నుంచి ఎలా సజీవంగా బయటపడ్డానో నాకే తెలియదు. ఇప్పటికీ ఆశ్చర్యంగానే ఉంది. కొద్దిసేపు నేను చనిపోయాననే అనుకున్నా. కానీ కళ్లు తెరిచి చూడగా.. బతికే ఉన్నా. నేను మెల్లగా నా సీటు బెల్టు తీసి అక్కడి నుంచి బయటకు వచ్చా. నా ముందు ఉన్న ఎయిర్ హోస్టెస్, ప్రయాణికులు చనిపోయి ఉన్నారు. కొన్ని క్షణాల్లోనే మంటలు చెలరేగాయి. నేను గ్రౌండ్ ఫ్లోర్‌కు దగ్గరగా ఉన్నా. అక్కడ కొంత స్థలం ఉంది. అక్కడి నుంచి బయటకు వచ్చా. భవనం గోడ ఎదురుగా ఉండటంతో ఎవరూ బయటకు రాలేకపోయారు' అంటూ తాను బయటపడ్డ తీరు గురించి వివరించారు. ఇక ప్రమాదం ఎలా జరిగిందని అడగ్గా.. 'టేకాఫ్ అయిన ఒక నిమిషం తర్వాత.. విమానం గాల్లో స్టక్ అయినట్లు అనిపించింది. అప్పుడు గ్రీన్, వైట్ లైట్లు పడ్డాయి. పైలట్లు విమానాన్ని పైకి లేపేందుకు ప్రయత్నించగా.. అది వేగంగా వెళ్లి



భవనంపై కూలిపోయింది' అని చెప్పుకొచ్చారు. ప్రాణాలతో బయటపడ్డ ఒకే ఒక్క ప్రయాణికుడు రమేశ్.బ్రిటిష్ జాతీయుడైన 38 ఏండ్ల రమేశ్ విమానంలో 11ఏ సీటులో కూర్చున్నారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ వెనుకఈ సీటు ఉంటుంది. తన కుటుంబాన్ని కలిసేందుకు భారత్‌కు వచ్చిన రమేశ్ తన సోదరుడు అజయ్ కుమార్ రమేశ్(45)తో కలసి లండన్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. విమానంలోని 11ఏ సీటులో కూర్చున్న రమేశ్ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక ప్రయాణికుడు. విమానం టేకాఫ్ అయిన 30 సెకండ్లకే భారీ శబ్దం వినిపించిందని, అంతలోనే విమానం కూలిపోయిందని తెలిపాడు. అంతా క్షణాలలో జరిగిపోయింది అని రమేశ్ చెప్పుకొచ్చారు.ప్రమాదంలో రమేశ్‌కు ఛాతీ, కళ్లు, కాళ్లకు బలమైన దెబ్బలు తగిలాయి. అంతకుముందు, విమానం కూలిపోయి దగ్ధమవుతుండగా గాయపడిన రమేశ్ అంబులెన్సు వైపు నడుచుకుంటూ వస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విమానంలో ఇతర ప్రయాణికుల పరిస్థితి గురించి స్థానికులు రమేశ్‌ను అడగడం కనిపించింది.. తన కుటుంబాన్ని కలిసేందుకు భారత్‌కు వచ్చిన రమేశ్ తన సోదరుడు అజయ్ కుమార్ రమేశ్(45)తో కలసి లండన్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. విమానంలోని 11ఏ సీటులో కూర్చున్న రమేశ్ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక ప్రయాణికుడు. విమానం టేకాఫ్ అయిన 30 సెకండ్లకే భారీ శబ్దం వినిపించిందని, విమానం పేలిపోయింది అని గుజరాతీలో రమేశ్ చెప్పడం వినిపించింది.11ఏ సీటు ప్రత్యేకతలుఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8(డ్రీమ్‌లైనర్స్)లో 11ఏ సీటు ఎకానమీ క్లాస్ క్యాబిన్‌కు చెందిన మొదటి వరుసలో ఉంటుంది. బిజినెస్ క్లాస్‌కి వెనుక ఉంటుంది. క్యాబిన్‌కి అభిముఖంగా కూర్చుని చూస్తే ఎడమ వైపున 11ఏ సీటు ఉంటుంది. విమానం రెక్కలు ఉండే ప్రదేశానికి రెండు వరుసల ముందు ఈ విండో సీటు ఉంటుంది. ప్రమాద సమయాలలో సురక్షిత సీటుగా పరిగణించే 11ఏ సీటు ఎమర్జెన్సీ డోర్‌కు వెనుకనే ఉంటుంది.

# మరదలు అంత్యక్రియలకు వచ్చి.. గుండెపోటుతో కుప్పకూలిన బావ.. వేములవాడలో విషాదం

**వేములవాడ, జూన్ 13:** మరదలు మృతి చెందిందని అంత్యక్రియలకు వచ్చిన భావ కుప్పకూలి మృతి చెందిన సంఘటన వేములవాడ పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వేములవాడ పట్టణం సాయినగర్‌లోని బోనాల వీధికి చెందిన కోల రామ్మూర్తి సోదరి నరసవ్వ (50) గురువారం నాడు అనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న మృతిరాలి బావ పసుల కిషన్ (70) గురువారం రాత్రి కరీంనగర్ నుంచి వేములవాడకు వచ్చాడు. అంత్యక్రియలు పూర్తయిన తర్వాత ఇంటికొచ్చిన బంధువులు ఏడుస్తుండటంతో కిషన్ వారందరినీ ఓదార్చాడు. ఈ క్రమంలోనే భావోద్వేగానికి గురైన కిషన్ ఒక్కసారిగా కుప్పకూలాడు. కంగారుపడిపోయిన బంధువులు కిషన్‌ను



హుటాహుటిన స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ అతన్ని పరీక్షించిన వైద్యులు గుండెపోటుతో మరణించాడని తెలిపారు. దీంతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

# తాటి చెట్టుపై నుంచి కింద పడ్డ గీతకార్మికుడు

## పరామర్శించిన గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు


**పర్వతగిరి, జూన్ 13:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చింతనెక్కొండలో తాటిచెట్టుపై నుంచి గీత కార్మికుడు మడూరి రమేశ్ కాలుజారి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో రమేశ్ నడుములో ఎముకలు, పక్క బొక్కలు, కుడి కాలు రెండు భాగాల్లో విరిగిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతం గౌడ్ శుక్రవారం నాడు ఆస్పత్రికి వెళ్లి మడూరి రమేశ్‌ను పరామర్శించారు.తీవ్రంగా గాయపడిన రమేశ్‌కు ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల వరకు నష్టపరిహారం తక్షణమే అందేలా



చూస్తానని ఏకాంతం గౌడ్ హామీ ఇచ్చారు. పూర్తిగా వికలాంగులు అయిన వారికి ప్రభుత్వం తాత్కాలిక ఉపశమనం కింద రూ.15వేలు అందజేస్తుందని.. అవి కూడా అందేలా చూస్తానని తెలిపారు.

# కర్ణాటకలో లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.. ఆరుగురు ఏపీ వాసులు దుర్మరణం

**హైదరాబాద్:** కర్ణాటకలోని హొసోకోట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు నుంచి బెంగళూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు.. శుక్రవారం తెల్లవారుజామున హొసోకోట వద్ద లారీని ఢీకొట్టింది. దీంతో మూడు నెలల బాబు సహా ఆరుగురు మృతిచెందారు. మరో 16 మంది ప్రయాణికులు గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపడ్డారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. మృతుల్లో కేశవరెడ్డి (44), తులసి (21), ప్రణతి (4), మూడు నెలల బాబు ఉన్నారని చెప్పారు.



వీరంతా చిత్తూరు జిల్లాకు గంగాధర నెల్లూరు నియోజకవర్గాని చెందిన వారిగా గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది

# అద్దె చెల్లించలేదని పాఠశాల గేటుకు తాళం

**హైదరాబాద్:** బాగ్‌లింగంపల్లిలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గర్ల్స్ హైస్కూల్ భవనానికి 13 నెలల అద్దె చెల్లించలేదని భవన యజమాని సోయల్ కొఠారి గురువారం గేటుకు తాళం వేశాడు. పాఠశాల ప్రారంభమవడంతో వచ్చిన ప్రిన్సిపాల్ వాణిశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు గంటల తరబడి బయటే నిలబడ్డారు. ప్రిన్సిపాల్ హిమాయ త్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి, ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు సమాచారం ఇచ్చారు.వారు భవన యజమానితో చర్చలు జరపగా అద్దె చెల్లించాల్సిందేనన్నాడు. దీంతో తహసీల్దార్ విషయం



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ భవన యజమానితో మాట్లాడి ఐదు నెలల అద్దె చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో పాఠశాల గేటుకు వేసిన తాళం తీశాడు.

# ఆ మూడు దేశాల ఫారిన్ మినిస్టర్స్‌తో టచ్‌లో ఉన్నాం : భారత విదేశాంగ మంత్రి

**అహ్మదాబాద్** లో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ) ప్రమాదంలో మరణించిన వారిలో 61 మంది విదేశీ ప్రయాణికులు ఉన్నారు. వారిలో 53 మంది బ్రిటిషర్స్, ఏడుగురు పోర్చుగీస్ పౌరులు, ఒకరు కెనడియన్. ఈ నేపథ్యంలో ప్రమాదానికి సంబంధించి ఆయా దేశాల విదేశాంగ మంత్రులతో టచ్‌లో ఉన్నట్లు భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు .యునైటెడ్ కింగ్ డమ్‌కు చెందిన ఫారిన్ సెక్రటరీ డేవిడ్ లామీ, పోర్చుగల్ ఫారిన్ మినిస్టర్ పౌలో రాంగెల్, కెనడా విదేశీ వ్యవహారాల మంత్రి అనితా ఆనంద్‌లతో తాను టచ్ ఉన్నానని, విమాన ప్రమాదం, తదనంతర చర్యలకు సంబంధించిన సమాచారాన్ని తాను వారితో పంచుకుంటున్నానని జైశంకర్ వెల్లడించారు.




ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ప్రమాదంలో ఆయా దేశాల పౌరులు మరణించి నందున తీవ్ర సంతాపం తెలియజేశానని, ఈ క్లిష్ట పరిస్థితుల్లో వారి పౌరుల మృతదేహాలను చేరవేయడంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని మాట ఇచ్చానని జైశంకర్ తెలిపారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

**చిగురుమామిడి, జూన్ 13:** మండలంలోని రేకొండ మాజీ ఎంపీటీసీ చాడ శోభ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. చాడ శోభ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ లో ప్రజా ప్రతినిధులుగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పేరు సంపాదించుకున్నారని గుర్తు చేసుకున్నారు.వారి మృతి గ్రామానికి తీరనిలోటని అన్నారు. వారి కుమారులు సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, చాడ మురళీధర్ రెడ్డిలను ఓదార్చారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వీరమల్ల శేఖర్, బీఆర్ఎస్ నాయకులు దుడ్డెల లక్ష్మీనారాయణ, నల్లాల రాజేందర్ రెడ్డి, తదితరులున్నారు.



## మంచిర్యాల ఆలయంలో అపచారం..
# గాలి గోపురానికి పగుళ్లు



**మంచిర్యాల అర్బన్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విశ్వనాథ దేవాలయంలో గల వేంకటేశ్వర స్వామి ఆలయం గోపురానికి పగుళ్లు ఏర్పడ్డాయి. దానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలో శుక్రవారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.మరోవైపు రోడ్డు వెడల్పులో భాగంగా ఆలయం ముందు ఉన్న దుకాణాలను నగరపాలక అధికారులు తొలగిస్తున్నారు. ఈ క్రమంలో హిందూ సంఘాల నాయకులు స్పందిస్తూ.. రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగానే ఆలయ గోపురానికి పగుళ్లు ఏర్పడి ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆలయ కార్యనిర్వహణాధికారి ముక్త రవిని వివరణ కోరగా.. గోపురం పగుళ్లకు రోడ్డు విస్తరణ పనులకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.మే నెలలో పడిన పిడుగులకు గోపురానికి పగుళ్లు ఏర్పడ్డాయని ఆలయ ఈవో ముక్త రవి తెలిపారు. ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, దేవాదాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. ఆలయ మరమ్మతుల కోసం నిధుల కేటాయింపుపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రస్తుతం తాత్కాలిక మరమ్మతుపనులుచేయిస్తున్నామనివివరించారు.

## ఆపదలో ఉన్న పేదలకు అండగా ఉంటాం
# : ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



**నందిగామ, జూన్13:** ఆపదలో ఉన్న పేదలకు అండగా ఉంటామని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు. షాద్‌నగర్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కర్యాలయంలో నందిగామ, కొత్తూరు, కొందుర్గ్, చౌదరిగూడ, ఫరూఖ్‌నగర్ మండలాలకు చెందిన పలువురికి శుక్రవారం నాడు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆపదలో ఉన్న వాళ్లు సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అందించేందుకు కృషి చేయాలని, ఎమ్మె ల్సీ కార్యాలయంలో సంప్రదించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సూచించారు.

## సాగర్ డ్యామ్‌కు కొనసాగుతున్న వార్షిక మరమ్మతులు



**నందికొండ, జూన్ 13:** నాగార్జునసాగర్ డ్యామ్‌కు ప్రతి ఏటా చేపట్టవలసిన మరమ్మతుల పనులను డ్యామ్ ఎన్ఎస్పీ సిబ్బంది ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. డ్యామ్ క్రస్ట్ గేట్లకు ఆయిలింగ్, గ్రీజింగ్, సీళ్లు లాంటి పనులను పూర్తి చేయగా, డ్యామ్ 26 క్రస్ట్ గేట్లను ట్రయల్ రన్ నిర్వహిస్తు గేట్ల రోప్‌లకు గ్రీసింగ్ పనులను చేపడుతున్నారు. మరో వారం రోజుల్లో డ్యామ్ క్రస్ట్ గేట్ల మరమ్మతుల పనులు పూర్తి కానున్నట్లు సిబ్బంది తెలిపారు. కృష్ణా పరివాహక ప్రాంతాల్లో వర్షాలు పడుతుండడం, శ్రీశైలం ఎగువన ఉన్న రిజర్వాయర్లలోకి వరద నీరు వచ్చి చేరుతుండడంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ డ్యామ్‌లోకి నీరు వచ్చి చేరే అవకాశం ఉండడంతో పనులను త్వరతగతిన పూర్తి చేస్తున్నారు.నాగార్జునసాగర్ డ్యామ్ ఇన్‌చార్జి ఎస్ఈ మల్లికార్జునరావు మాట్లాడుతూ.. డ్యామ్ 26 క్రస్ట్ గేట్ల వార్షిక మరమ్మతుల పనులను మరో వారం రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. డ్యామ్ గ్యాలరీలో క్లీనింగ్, లైటింగ్ పనులను చేపడుతున్నట్లు వెల్లడించారు. డ్యామ్ స్పిల్‌వే పనులకు సంబంధించి ప్రతిపాదనలను పంపించినట్లు చెప్పారు. స్పిల్‌వే పనులను చేయడానికి జులై నెల చివరి వారం వరకు అవకాశం ఉందన్నారు. డ్యామ్ పటిష్టంగా ఉందని, రానున్న వరదలకు డ్యామ్‌ను సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాథమిక పాఠశాలలో జోరుగా ప్రవేశాలు
# ఉత్సాహంగా అక్షరాభ్యాసాలు



**హుస్నాబాద్ టౌన్, జూన్ 13:**
ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులతో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ప్రైవేటు పాఠశా లలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రారంభమయ్యాయి. ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో గుర్తించిన విద్యార్థులను బడిలో చేర్పించుకున్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో చేరిన వారిలో ఒకటవ తరగతి అర్హత కలిగిన వారిని ఆయా ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశం కల్పించారు. అలా ప్రవేశం పొందిన విద్యార్థులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.అలాగే బొడ్మట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి సుజాత చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. అర్హత, అనుభవం కలిగి ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశా లలో చేరిన విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపు స్తకాలు, నోటు బుక్స్, రెండు జతల యూని ఫామ్స్ అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే పాఠశాలలో మెరుగైన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతు ందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.మండల పరిధిలోని సర్మన్‌కుంట తండా, పోగుల వెంకటాపూర్, టేక్మాల్, తంపులూర్, బొడ్మట్‌పల్లి, టేక్మాల్, సాలోజిపల్లి, తదితర ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం నుంచి వచ్చిన చిన్నారులకు ప్రవేశం కల్పించారు. అనంతరం వారి చేత అక్షరాభ్యాసాన్ని చేయించారు.

## తాగిన మైకంలో అన్నను కొట్టి చంపిన తమ్ముడు

**పెగడపల్లి:** జగిత్యాల జిల్లాలో దారుణం జరిగింది. పెగడపల్లి మండలం ఐతుపల్లిలో తాగిన మైకంలో అన్నను తమ్ముడు కర్రతో కొట్టిచంపాడు.పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐతుపల్లి గ్రామానికి చెందిన కూన నరసయ్య, రాములు అన్నదమ్ములు. వీరి మధ్య కొంతకాలంగా భూవివాదాలు నడుస్తున్నాయి.. తాగిన తర్వాత ఇద్దరూ పాత గొడవలను గుర్తుచేసుకుంటూ గొడవలకు దిగారు. ఆ ఆవేశంలో తమ్ముడు రాములు కర్రతో నరసయ్యను గట్టిగా కొట్టాడు. తలకు తీవ్రగాయం కావడంతో నరసయ్య అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. పంచనామా చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు నరసయ్య భార్య రాజవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. విజయ్ రూపానీకి కలిసిరాని లక్కీ నెంబర్ !



**అహ్మదాబాద్:** అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కూలిన ఘటనలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అయితే ఆయకు ఎప్పుడూ కలిసి వచ్చే లక్కీ నెంబర్.. ఈ సారి మాత్రం ఆయన ప్రాణాలనే బలితీసుకున్నది. మాజీ సీఎం విజయ్ రూపానీ 1206ను.. లక్కీ నెంబర్‌గా భావిస్తారు. ఆయన తన అన్ని వాహనాలకు ఆ నెంబర్‌నే ఎంపిక చేసుకుంటారు. స్కూటర్ల నుంచి కార్ల వరకు.. ఆయన వాహనాలను అన్నింటికీ 1206 నెంబరే ఉంటుంది. కానీ ఈ నెంబర్ మాత్రం గురువారం విజయ్ రూపాకీని కలిసి రాలేదు. అదృష్ట సంఖ్య కాస్త దురదృష్ట దినంగా మారింది. జూన్ 12వ తేదీన ప్రమాదం జరగడం వల్ల.. ఆ తేదీని ఆంగ్లంలో రాస్తున్నప్పుడు 12-06గా రాస్తాము. అయితే రూపానీ లక్కీ నెంబర్.. ఆయన చనిపోయిన రోజు కూడా ఒకే సంఖ్యలా ఉన్నాయి.లండన్‌లో ఉన్న కూతుర్ని కలిసేందుకు గుజరాత్ మాజీ సీఎం డ్రీమ్‌లైనర్ విమానం ఎక్కారు. అప్పటికే లండన్‌కు ఆయన భార్య చేరుకున్నది. పంజాబ్ ఇంచార్జీ మంత్రిగా ఉండడం వల్ల.. అక్కడ లుథియానా వెస్ట్ బైపోల్ కోసం ఆయన కొన్నాళ్లు ఉండాల్సి వచ్చింది. దీంతో భార్యతో కలిసి గతవారం ఆయన వెళ్లలేకపోయాడు. గురువారం విమానం ఎక్కగా ..స్కూటర్ల నుంచి కార్ల వరకు.. అది కూలిన విషయం తెలిసిందే. విమానంలో 242 మంది ఉండగా, దాంట్లో 241 మంది మరణించారు. అందులో మాజీ సీఎం రూపానీ కూడా ఉన్నారు. 2016 ఆగస్టు నుంచి 2021 సెప్టెంబర్ వరకు గుజరాత్ సీఎంగా రూపానీ బాధ్యతలు నిర్వర్తించారు. విజయ్ రూపానీ సతీమణి లండన్ నుంచి ఇవాళ ఉదయం అహ్మదాబాద్ చేరుకున్నారు. 787-8 బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానంకు చెందిన బ్లాక్ బాక్సు ఇంకా దొరకలేదు. అయితే ఇవాళ కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎయిర్ ఇండియా వద్ద ఉన్న డ్రీమ్‌లైనర్ మోడల్ విమానాలను అన్నింటినీ గ్రౌండ్ చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్




**జనగామ** ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డితో మాట్లాడి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి కేటీఆర్ తెలుసుకున్నారు.శస్త్ర చికిత్స అనంతరం తొందరగానే కోలుకుంటున్నట్లుగా కేటీఆర్‌తో పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి వేగంగా కోలుకుని, త్వరలోనే తిరిగి ప్రజాక్షేత్రంలో యథావిధిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు. కాగా, రెండు రోజుల క్రితం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోని బాత్‌రూంలో జారిపడటంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎడమ కాలి తొడ ఎముక ఫ్రాక్చర్ అయిన సంగతి తెలిసిందే.

# పుట్టే బిడ్డపై ప్రాణాలు పెట్టుకున్న తండ్రి.. కుమారుడి మృతితో



**నిజామాబాద్, జూన్ 13:** జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఓ యువకుడు ఆత్మహత్య కలకలం రేపుతోంది. సాయిలు అనే యువకుడు ఆస్పత్రి ఆవరణలో ఉరివేసుకుని సూసైడ్ చేసుకున్నాడు. అయితే సాయిలు బలవన్మరణానికి గల కారణాలు తెలిసి అంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భర్త మరణంతో భార్య కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. ఇంతకీ సాయిలు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో ఇప్పుడు చూద్దాం.జిల్లాలోని జుక్కల్ మండలం మాహమ్మదా బాద్ గ్రామానికి చెందిన పానుగంటి సాయిలుకు కొద్ది నెలల క్రితం వివాహం జరిగింది. దంపతులు ఇద్దరూ హ్యాపీ జీవనం సాగిస్తున్నారు. ఇదే సమయంలో అతడి భార్య గర్భిణి అని తెలిసి ఎంతో మురిసిపోయాడు. భార్యను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నాడు. పుట్టే బిడ్డ కోసం ఎన్నో కలలు కన్నారు దంపతులు. ఇక బిడ్డకు జన్మనిచ్చే సమయం వచ్చేసింది. భార్యకు పురిటి నొప్పులు రావడంతో డెలివరీ కోసం ఆస్పత్రికి తీసుకొచ్చాడు సాయిలు. మరికొద్ది గంటల్లో తమకు బాబో, పాపో పుట్టబోతున్నారని ఆ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ వారి ఆనందం ఎంతో సేపు నిలవలేదు. డెలివరీ తర్వాత వైద్యులు చెప్పిన విషయంతో సాయిలు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. చివరకు ప్రాణాలు తీసుకున్నాడు.డెలివరీకి వచ్చిన సాయిలు భార్యకు పండంటి మగ బిడ్డ జన్మించాడు. దీంతో కుటుంబసభ్యులతో పాటు సాయిల ఆనందం అంతా ఇంతా కాదు. కానీ బాబు పుట్టిన వెంటనే అనారోగ్య సమస్యతో మరణించాడు. ఈ విషయాన్ని సాయిలుకు చెప్పారు ఆస్పత్రి సిబ్బంది. పుట్టిన బిడ్డను చూడాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న యువకుడికి కుమారుడి మరణవార్త విని చలించిపోయాడు. తీవ్ర మనస్థాపానికి గురైన సదరు యువకుడు ఆస్పత్రి ఆవరణలోనే ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. దీంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలిసిన భార్య తీవ్రంగా విలపించింది. ఓ వైపు అప్పుడే పుట్టిన బిడ్డ, మరోవైపు కట్టుకున్న భర్త ఇలా బలవన్మరణం చెందడంతో ఆ భార్య బాధ వర్ణనాతీతం. విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకుని యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాయిలు మృతితో మహహ్మదాబాద్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# పాత బస్తీలో ఎమ్మెల్యేపై తిరగబడిన ప్రజలు.. ఎందుకంటే..




**హైదరాబాద్:** యాకత్‌పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్‌పై ఓల్డ్ సిటీలోని స్థానికులు తిరగబడ్డారు. మౌలా కా చిల్లా ప్రాంతంలో నాలా పనులు పెండింగ్‌లో ఉండటంతో తమ ఇళ్లల్లోకి నీళ్లు వస్తున్నాయని గతంలో ఎమ్మెల్యేకు స్థానికులు ఫిర్యాదులు చేశారు. అయితే ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ పట్టించుకోలేదు. దీంతో ఎమ్మెల్యేపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఓల్డ్ సిటీలో యాకత్‌పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌పై స్థానికులు తిరగబడ్డారు. మౌలా కా చిల్లా ప్రాంతంలో నాలా పనులు పెండింగ్‌లో ఉండటంతో తమ ఇళ్లల్లోకి నీళ్లు వస్తున్నాయని గతంలో ఎమ్మెల్యేకు స్థానికులు ఫిర్యాదులు చేశారు.వర్ష ప్రభావిత ప్రాంతాల్లో తిరుగుతూ మౌలా కా చిల్లా ప్రాంతంలో నాలా పనులను ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ పరిశీలించారు. అయితే ఈ సమయంలో నాలా పనులపై ఎమ్మెల్యేని స్థానికులు నిలదీశారు. ఎమ్మెల్యేతో అలా ఎలా మాట్లాడుతారంటూ స్థానికులపై ఎమ్మెల్యే అనుచరులు దాడికి దిగారు. ఎమ్మెల్యే అనుచరులపై స్థానికులు తిరగబడ్డారు. ఈ క్రమంలో ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు. వర్షాకాలం వచ్చినా నాలా పనులు పూర్తి చేయించలేని ఎమ్మెల్యే ఉండి ఎందుకని స్థానికులు ప్రశ్నించారు. తమ సమస్యలపై ఎమ్మెల్యేని ప్రశ్నిస్తే, అనుచరులతో దాడి చేయిస్తారా అని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రజల తిరుగుబాటుతో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌కి ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు.

# ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు..
# థాయ్ ఐలాండ్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్




**న్యూఢిల్లీ** ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. థాయ్‌లాండ్ లోని ఫుకెట్ నుంచి భారత రాజధాని న్యూఢిల్లీ కి బయలుదేరిన విమానానికి బాంబు బెదిరింపు రావడంతో దాన్ని థాయ్ ఐలాండ్‌లోనే అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. ఈ విషయాన్ని థాయ్‌లాండ్‌లోని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ వెల్లడించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది.విమానం గాల్లో ఉండగా బెదిరింపు మెయిల్ వచ్చిందని, దాంతో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ అధికారుల సూచన మేరకు పైలెట్ విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారని ఆ ప్రకటనలో తెలిపారు. విమానం అండమాన్ సముద్రం చుట్టూ చక్కర్లు కొట్టి చివరికి ఐలాండ్‌లో సురక్షితంగా దిగిందని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఫుకెట్ నుంచి బయలుదేరిన 379 విమానంలో మొత్తం 156 మంది ప్రయాణికులు ఉన్నట్లు వెల్లడించారు.విమానం ఐలాండ్‌లో దిగిన వెంటనే సంబంధిత అధికారులు తనిఖీలు చేశారని, అందులో ఎలాంటి బాంబుల జాడ కనిపించకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారని థాయ్‌లాండ్ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ పేర్కొంది. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించింది.

## ఆపరేషన్ రైజింగ్ లయన్.. నటాంజ్ అణు శుద్ధీకరణ
# కేంద్రంపై దాడి రేడియేషన్ లేదన్న ఐఏఈఏ



**టెహ్రాన్ :** ఆపరేషన్ రైజింగ్ లయన్‌లో భాగంగా ఇరాన్ అణ్వాయు స్థావరాలపై ఇజ్రాయిల్ అటాక్ చేసింది. అణ్వాయుధాలను తయారు చేస్తున్న ఇరాన్ ఆగడాలను ఆపాలన్న ఉద్దేశంతో ఇజ్రాయిల్ దాడులకు పాల్పడింది. అయితే ఇరాన్‌లో ఉన్న పలు అణు కేంద్రాలపై దాడి చేశారు. దాంట్లో నటాంజ్ అణు శుద్ధీకరణ కేంద్రంపై కూడా ఇజ్రాయిల్ అటాక్ చేసింది. ఆ కేంద్రంపై పలుమార్లు తీవ్రంగా దాడి చేసినట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. నటాంజ్‌లో అణు శుద్ధీకరణ జరుగుతున్నది. ఇక్కడ అండర్‌గ్రౌండ్‌లో న్యూక్లియర్ సైట్ ఉన్నట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. ఇరాన్‌లోని ఫోర్డోలో కూడా మరో అండర్‌గ్రౌండ్ న్యూక్లియర్ సైట్ ఉంది. నటాంజ్ కేంద్రం నుంచి భారీ స్థాయిలో నల్లటి పొగ వస్తున్న విజువల్స్ రిలీజ్ అయ్యాయి. అయితే ఏ మేరకు డ్యామేజ్ జరిగిందన్న దానిపై క్లారిటీ లేదు.ఇరాన్‌పై జరిగిన దాడుల్లో పలువురు మృతిచెందినట్లు తెలుస్తోంది. దేశ రాజధాని టెహ్రాన్ కేంద్రంగా కూడా బాంబుల వర్షం కురిసింది. కేవలం ఇరాన్ అణ్వాయుధ ప్రోగ్రామ్ లక్ష్యంగా ఇజ్రాయిల్ మిలిటరీ దాడులకు దిగింది. ఇరాన్ వద్ద 15 అణు బాంబులకు కావాల్సినంత శుద్ధి చేసిన యురేనియం ఉన్నట్లు ఇజ్రాయిల్ ఆరోపిస్తున్నది. అయితే ప్రపంచ దేశాలను టార్గెట్ చేసే ఉద్దేశంతో ఇరాన్ త్వరితగతిన అణ్వాయుధాలను రూపొందిస్తున్నదని, బాలిస్టిక్ క్షిపణులను తయారు చేస్తున్నదని ఇజ్రాయిల్ ఆరోపిస్తోంది. ఇలాంటి సందర్భంలో ఇరాన్‌పై దాడి చేయడం తప్ప మరో అవకాశం లేదని ఇజ్రాయిల్ స్పష్టం చేస్తున్నది. అణ్వాయు సమీకరణపై దృష్టి పెట్టిన ఇరాన్.. సంపూర్ణ దశకు చేరువైనట్లు ఇంటెలిజెన్స్ ద్వారా తెలిసినట్లు ఇజ్రాయిల్ చెప్పింది.నజాంట్ అణు కేంద్రంపై దాడి తర్వాత అక్కడ ఎటువంటి రేడియేషన్ లీక్ జరగలేదని అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ పేర్కొన్నది. రేడియేషన్ లెవల్స్ పెరగలేదని స్పష్టం చేసింది. దాడుల సమయంలో బుషేహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌ను టార్గెట్ చేయలేదని కూడా అంతర్జాతీయఎనర్జీ ఏజెన్సీ తెలిపింది.

## సిపిఎం సిపిఐ వైసీపీ నాయకులు పై అక్రమ కేసులు కొట్టేసిన జడ్జి కృతజ్ఞతలు తెలియజేసిన సిపిఎం సిపిఐ వైసీపీ నాయకులు



**ఆదోని 13**జుడిషియల్ కోర్టులో తేదీ 13/09/2018లో ఆటో లు ఆదోని భీమాస్ సర్కిల్లో ర్యాలీ చేస్తే పోలీసులు సిపిఎం సీపీఐ వైసిపి నాయకులపై అక్రమ కేసులు పెడితే ఈరోజు జడ్జ్ తీర్పు ఇవ్వడం జరిగింది కేసును ఈ రోజున కొట్టివేస్తున్నామని తీర్పు ఇవ్వడంతో 20 మంది ఆటో డ్రైవర్లు 6 గురు నాయకులపై కేసులు పెడితే కేసులో నిలువ లేకపోయాయి నిజాయితీగా ర్యాలీలు ధర్నాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అలాగే నాయకులు ఎవరు కూడా వారి స్వలాభాల కోసం పనిచేయరని అక్రమాలకు పాల్పడరని నిజాయితీగా తీర్పు ఇచ్చినటువంటి జడ్జి కి కృతజ్ఞతలు తెలియజేశారు సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు వెంకటేశ్వర రెడ్డి సిపిఐ టి వీరేష్ వైఎస్ఆర్సిపి జై భీమ్ సాయిరామ్ మునిస్వామి లపై కేసును ఈరోజు కొట్టి వేయడంతో వారు జడ్జికి కృతజ్ఞతలు తెలియచేశారు తీర్పుకు హాజరైన 25 మంది హాజరై నా ఆటో యూనియన్ నాయకులు మహబూబ్ బాషా దిలీప్ గడిగే వెంకటేశ్వర్లు బోయ వీరేష్ మాదిగ రాజు బి వీరభద్రప్ప హరిజన శ్రీనివాసులు కురువ సోమన్న ఉప్పురా తిక్కన్న సయ్యద్ జాఫర్ భాషా గొల్ల హనుమేష్ గొల్ల గంగిరెడ్డి కె జ్ఞానేశ్వరరావు దాసరి నరసింహులు బేస్త నాగరాజ్ తెలుగు వీరేష్ ఆంజనేయులు ఆన్సర్ భాష తదితరులపై కోర్టు తీర్పు కేసును కొట్టివేస్తున్నానని జడ్జి తీర్పు ఇవ్వడంతో అందరూ జడ్జి కి కృతజ్ఞతలు తెలియజేశారు

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణనార్పల న్ విద్యార్థి కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సాకే రామాంజనేయులు



**అనంతపురం 13**నార్పల మండలంలో నిసిద్ధరాచర్ల గ్రామంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి తిట్లు పంపిణీ కార్యక్రమంసిద్ధరాచెర్ల గ్రామం మండల పరిషత్ పాఠశాల నందు ప్రభుత్వము అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్టును పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ సాకే రామాంజనేయులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వము విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుంది కనుక ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలని బడికి పంపించి విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్క పిల్లలని చదివించాలని తెలిపారు ఈకార్యక్రంలో ప్రధానోపాధ్యాయులు. నాగార్జునరెడ్డి. రామాం జనేయులు శ్రీధర్ ఉపాధ్యాయులు రామేశ్రెడ్డి. ఇందిరమ్మ వెంకటేశ్వర్లు లక్ష్మికుమారి పేరెంట్స్ కమిటీ వైస్ చైర్ పర్సన్ సాకే సంధ్య తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు అలాగే నార్పల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గ నూతనంగా బాధ్యతలు చేపట్టిన మమతదేవి ని సిద్ధలాచర్ల గ్రామ సర్పంచ్ సాకే రామాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే శలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి శుభాకాంక్షలుతెలియజేశారు సిద్ధలాచర్ల గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు తమ వంతు సహాయం అందించి గ్రామాభివృద్ధికి సహకరించాలని మమత దేవిని కోరినట్లు తెలిపారు

## సుపరిపాలనలో తొలి అడుగు వేసిన సందర్బంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న జిల్లా టీడీపీ నాయకులు



**అనంతపురం 13:**విధ్వంసం నుండి వికాసం వైపుగా సాగుతున్న కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో తొలి అడుగు వేసిన రోజని ఏడాది పూర్తి అయినా సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గాజుల ఆదినారాయణ రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ మాజీ గ్రంథాలయ సంస్థ చెర్మన్ గౌస్ మొద్దీన్ మాజీ మేయర్ స్వరూప గాండ్ల సాధికార సమితి అధ్యక్షురాలు విశాలాక్షి ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ఇచ్చినట్టుగా చెప్పిన మాట చెప్పినట్టుగా అమలు చేస్తున్నారు.తెలుగుదేశం పార్టీతోనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జిల్లా నాయకులు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



**యాడికి జూన్ 13** యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే ఆశ్రమంలో ఈటే చిన్న యేసయ్య 5వ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య ప్రభావతి కుమార్తెలు దివ్య హనీ, అనన్య, తేజ్ దీప్ వీరి కుటుంబము ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం చేశారు.వారి బంధుమిత్రులు, సన్నిహితులు పాల్గొన్నారు.ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## యాడికి శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానానికి విశేష ఆదరణ




**యాడికి జూన్ 13**లభిస్తోంది 100 సంవత్సరాల పూర్వము పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన పాండురంగ స్వామి గుడి శీరావస్థకు చేరుకొని ఉండెను కొంతమంది భక్తులు ముందుకు వచ్చి కాంపౌండ్ గోడలు ఆలయ రాజా గోపురం గుడి ఎంత టైల్స్ వేసి పున్నజీవమ్ చేసేందుకు చిట్స్ ద్వారా దాతల సహకారంతో పై కార్యక్రమాలన్నీ నిర్వహించి ధూప దీప నైవేద్యాలకు ఎలాంటి కొరత రాకుండా ఏర్పాటు చేయడం జరిగింది ఈ విషయం తెలిసిన కొంతమంది భక్తులు చరవాణి ద్వారా ఆన్లైన్ పేమెంట్లు పంపడం జరుగుతున్నది బెంగుళూరు వాస్తవ్యులు కీర్తిశేషులు వాసె సరస్వతీ భర్త నాగరాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు వాసే సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులు 25000 రూపాయలు ధర్మవరం చెందిన మెటికల కుల్లాయప్ప 5000 రూపాయలు ఏవి విశ్వనాథ్ తాడిపత్రి వారు 5116 డాక్టర్ వి నాగేంద్ర గుత్తి 5116 యాడికి పాండురంగ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ వారికి అందించడం జరిగింది పాత్రికేయ మిత్రులకు ఇలాంటి ఆర్థిక సహకరిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఇంకా ఎవరైనా ఇవ్వదలుచుకుంటే ఈ నెంబర్లకు సహకరించగలరు తనకంటి నాగభూషణం 9866921026 శిరసాల కృష్ణమూర్తి 9014146855

## శింగనమల నియోజకవర్గ కేంద్రములో ఉద్యాన శాఖకార్యాలయాన్ని ఎర్పాటు చేయండి ఏపీ రైతు సంఘం డిమాండ్

**అనంతపురం 13:**శింగనమల మండల కేంద్రం లోని సీపీఐ కార్యాలయములోవిలేకరుల సమావేశములో జిల్లా రైతు సంఘము అద్యక్షులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ శింగనమల నీయోజకర్గ వ్యాప్తంగా ఉద్యాన పంటలు అరటి చీనీనిమ్మదానిమ్మ,జామరేగుఅల్లనేరడి,సపోటచింతడ్రాగన్ఫ్రుడ్అంజూరబంతిచామంతిలీల్లీపూలుమునగకాయగూరలుపంటలుఅనేకమైనఉద్యానపంటలు పండిస్తున్నారు కానిహార్టికల్చరల్ అధికారులు రైతులకు అందించే ప్రోత్సహకాలు గురించి అడగాలంటే మూడు నాల్గు మండలాలుగా. ఓకే. ఉద్యానశాఖ అదికారులుఉన్నందున రైతులు ఇబ్బందులు పడుచున్నారు కావున శింగనమల నీయోజకవర్గ కేంద్రములో ఉద్యాన శాఖకార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి మరియు అన్ని మండలాలుకు రెగ్యులర్ ఉద్యానశాఖ అధికారులనునియమించాలిహార్టికల్చరల్ రైతులు చాలామంది బోరుబావులు ఎండిపోయి రైతుల అప్పుల పాలైనారు అందుకోసం ప్రభుత్వం మండలానికి ఒక జియాలజీస్ట్ అధికారులను నియమించి రైతులకు ఉచితంగా బోర్లు వేయాలిఉద్యాన పంటలకు ఉచిత పంటల బీమా విధానాన్ని తీసుకురావాలి ప్రభుత్వ రంగ సంస్థలకే బీమా ప్రీమియాన్ని చెల్లించే విధంగా చట్టం తీసుకురావాలి మరియు పండించినపంటలుగిట్టుబాటువచ్చేంతవరకు నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయాలి మరియు టమోటా చీని పండ్ల జ్యూస్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలి ప్రభుత్వమేనర్సరీలు ఏర్పాటు చేసి నాణ్యమైన మొక్కలను కాయగూరల నారులను రైతులకు ఉచితంగా అందించాలి రైతులకు ఎరువులు డ్రిప్ మందులు 75%తో రైతులకు అందించాలని వడగండ్ల మెరుపులు పిడుగుల వలన చాలా మంది ఉద్యానరైతులు, చాలా మంది నష్టపోతున్నారు కావున వారికి విపత్తు నిర్వహణ క్రింద పరిహారాన్ని అందించాలి.అనంతపురంజిల్లానుహార్టికల్చర్ హబ్గా తీర్చిదిద్దాలంటేఉద్యానరైతులకుసరైన ప్రోత్సహకాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్ రైతు సంఘం మండల కార్యదర్శి కే చంద్రశేఖర్ సీపీఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, రామాంజనేయులు రామకృష్ణ పాల్గొనడం జరిగింది.




## విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి

**13000 కాదు ఇచ్చిన మాట ప్రకారం 15000 తల్లుల ఖాతాలో జమ చేయాలి.**
**కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్.,**

**పీలేరు:**తల్లికి వందనం పథకం పేరుతో కూటమి ప్రభు త్వం తల్లులను మోసం చేస్తోంది అని అదేవిధంగా విద్యార్థులం దరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ స్థానిక పీలేరులో ఆయన నివాసం నందు ఫ్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మద్దెల. అమృత్ తేజ మాట్లాడుతూ తల్లికి వందనం అమలు చూస్తుంటే కూటమి ప్రభుత్వం కొత్త కోతల ప్రభుత్వంగా మారిందనీ తల్లికి వందనం అమలలో తేటతెల్లమైంది అని అన్నారు. కూటమి ప్రభుత్వ హామీలు చూస్తే కోటలు దాటాయి అమలులో మాత్రం గడపలు దాటలేకపోతున్నాయి అని ఎద్దేవాచేశారు. ఎన్నికల సమయంలో నీకు 15 వేలు నీకు 15 వేలు నీకు 15 వేలు అంటూ నాడు ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టి నేడు 13వేలతో సరిపెట్టిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది అని తెలియజేశారు. ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు జమ చేస్తానని




చెప్పి తల్లులను వంచనకు గురి చేయడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్యను యూడైస్ కోడ్ రూపంలో రాష్ట్రాల వారీగా పాఠశాల విద్యార్థుల సంఖ్యను అధికారికంగా మెయింటైన్ చేయడం జరుగుతుందని, అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల సంఖ్య 87 లక్షల 41 వేల 885 అని వెబ్ సైట్ గణాంకాలు చెబుతున్నాయనీ కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 67 లక్షల 27 వేల 164 అని ప్రకటన చేసి వారికి కేవలం 8,745 కోట్ల రూపాయలను మాత్రమే విడు దల చేయడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన కు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యూడైస్ కోడ్ చూపుతున్న అధికారిక లెక్కల ప్రకారం చూస్తే రాష్ట్రంలో ఇంకా 20 లక్షల 14 వేల 819 మంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగు తుందని తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం ఇప్ప టికైనా కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 87 లక్షల 41 వేల 885 విద్యార్థులకు కేటాయిం చాల్సిన 13112 కోట్ల రూపాయలు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు లెక్కల వల్ల అర్హత ఉండి కూడా అర్హతను కోల్పో తున్న మిగిలిన 20 లక్షల 14 వేల 819 మంది విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఎన్.ఎస్.యూ.ఐతరపున డిమాండ్ చేశారు.లేని పక్షంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలకు పిలుపునిస్తాము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చీకటి పల్లి.సాయి సంపత్ కుమార్,నాయకులు చందు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

**నగరపాలక మేయర్ బి.వై. రామయ్య**
**27 తీర్మానాలకు స్థాయి సంఘం ఆమోదం**
**రూ.7.42 కోట్లతో అభివృద్ధి పనుల ఖర్చు గ్రీన్ సిగ్నల్**

**కర్నూలు :** నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. మేయర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబు, సభ్యులు, అధికారులు హాజరయ్యారు. మొత్తం 27 తీర్మానాలు, రూ.7.42 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు జుబేర్, యూనూస్, విక్రంసింహా రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, అకౌంట్స్ ఆఫీసర్ చండి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, తదితరులు పాల్గొన్నారు

**ఆమోదించిన తీర్మానాల్లో ముఖ్యమైనవి:**

1. నగరంలో ప్రధాన కూడళ్లలో వార్నింగ్ సైన్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్లు,రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయుటకు రూ.49.00 లక్షలతో సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు తీసుకున్న ముందస్తు అనుమతి పొందిన అంశమును ధృవీకరించారు.
2. దిగువ శ్రేణి సహాయకుల తుది సీనియారిటీ జాబితా ప్రకారం సబ్ ఆర్డినేట్ సర్వీసు రూల్స్ మేరకు అర్హత గల యం.డి.ఫరూఖ్, అహమ్మద్, టి.శ్రీనివాసులు,జి.సుహైల్ అహమ్మద్లను ఎగువ శ్రేణిసహాయకులుగా పదోన్నతి కల్పించేందు ఆమోదం తెలిపారు.
3. 4వ వార్డ్ కుమ్మరి వీధి నందు మేజర్ డ్రైన్ నిర్మాణానికి రూ.33.00 లక్షలు కేటాయింపు.
4. 7వ వార్డు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.22 లక్షలు మంజూరు.
5. 8వ వార్డు పెద్దపడఖాన రూ.22 లక్షలతో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి ఆమోదం.
6. 12వ వార్డు అబ్రార్ కాంప్లెక్స్ వద్ద డ్రైనేజీ కాలువ, వడ్డేగిరి సంఘం కార్యాలయం వద్ద సిసి రహదారి నిర్మాణానికి రూ.25 లక్షలు కేటాయింపు.
7. 44వ వార్డు బాలాజీ బ్యాంగిల్స్ నందు రూ.17 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి ఆమోదం.
8. 44వ వార్డులో మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ పార్కు నందు రూ.24 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.
9. 48వ వార్డు యన్.వి.ఆర్. హొటల్ వద్ద రూ.30.60 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి పచ్చ జెండా ఊపారు.
10. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నగర్ నందు రూ.37.60 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.
11. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నగర్ నందు రూ.19.90 లక్షలతో సిసి రహదారి నిర్మాణం.
12. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నందు సిసి రహదారి నిర్మాణానికి రూ.46 లక్షలు కేటాయింపు.
13. 52వ వార్డు సాయిబాబా సంజీవయ్య నగర్ నందు రూ.36.80 లక్షలతో సిసి రహదారి విస్తరణకు ఆమోదం తెలిపారు.
14. 28వ వార్డు బి.ఆర్. రెడ్డి కాలనీ నందు పందిపాడు ప్రాంతం నందు రూ.49.80 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.
15. 35వ వార్డు ఉమా మహేశ్వర నగర్ నందు డబ్ల్యూ.బి.యం. రహదారి నిర్మాణానికి రూ.42.00 లక్షలు కేటాయింపు.
16. 35వ వార్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు రూ.25 లక్షలతో బిటి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.
17. 40వ వార్డు బాలాజీ నగర్ నందు రూ.34 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.
18. 1619 వీధి కుక్కలను పట్టి వాటికీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి ఆంటిరాబిస్ వ్యాక్సినేషన్ వేసి కుక్కలు పునరుత్పత్తి కాకుండా నవోదయ వెట్ సొసైటీకు నిర్ణయించిన రేటు ప్రకారం అగు ఖర్చు రూ.24.29 లక్షలను చెల్లించుటకు ఆమోదం.
19. నగర పాలక సంస్థకు చెందిన మార్కెట్లు, పార్కింగ్



స్థలాలను 2025 –2026 ఒక సంవత్సరమునకు గాను రోజు వారి ఫీజులు వసూలు చేయు హక్కును లీజుకు ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు.

20. ఇండోర్ స్టేడియం, క్రికెట్ & టెన్నిస్ కోర్టు, స్కేటింగ్ కోర్టులకు సంబంధించి లీజుదారుల లీజు హక్కును రద్దు పరుస్తూ లీజుదారులు చెల్లించవలసిన బకాయిలను రెంట్ రికవరీ ఆక్ట్ ద్వారా వారి నుండి వసూలు చేయుటకు తగు చర్యలు తీసుకొనుచు మరియు తిరిగి వాటిని ఇతరులకు బహిరంగ వేలం ద్వారా లీజు నిర్వహణ బాధ్యతల హక్కును కేటాయించేందుకు పచ్చజెండా ఊపారు.
21. ఐటిసి కంపెనీకి ఎదురుగా క్రిష్ణా నగర్ ఫ్లై ఓవర్ దగ్గర ఉన్న వెండర్ జోన్ను స్థానిక కార్పొరేటర్ అభ్యర్ధన మేరకు ప్రస్తుత లీజుదారుడికే మరో 3 సంవత్సరముల కాలమునకు కేటాయించేందుకు పచ్చజెండా ఊపారు.
22. 19వ వార్డు మదర్ ల్యాండ్ నందు రూ.49.50 లక్షలతో బిటి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
23. 20వ వార్డు సనత్ నగర్ నందు వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో రూ.35 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.
24. 20వ వార్డు వాసవి నగర్ పైప్లైన్ నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయింపు.
25. రాజ్విహార్ సమీపంలోని సుంకులమ్మ ఆలయం నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు హంద్రీ తీరాన ఒడ్డును పటిష్టం చేసేందుకు రూ.50 లక్షలు మంజూరు చేశారు.

## మన ఆరోగ్యం కొరకే యోగా

**జూన్ 17న 5 వేల మందితో యోగా**
**కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు...**

**కర్నూలు జూన్ 12: –** యోగ కార్యక్రమం మన ఆరోగ్య కోసమేనని దీనిని అందరూ అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు ప్రజలను కోరారు.గురువారం ఉదయం కర్నూలు పట్టణములో పర్యాటక ప్రదేశము మరియు చారిత్రాత్మక కట్టడమైన కొండారెడ్డి బురుజు దగ్గర చేపట్టిన యోగ కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... మే 21 నుండి జూన్ 21 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించు కుంటున్నామని అందులో భాగంగా పర్యాటక ప్రదేశమైన కొండారెడ్డి బురుజు వద్ద ఈరోజు యోగ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. యోగ మన ఆరోగ్యం కోసమేనని యోగా చేయడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. యోగ కార్యక్రమాలలో పాలుపంచుకునే వారి సంఖ్యను రాష్ట్ర ప్రభుత్వం




నిర్దేశించిన దానికంటే ఎక్కువగా చేయగలిగామని తెలిపారు. ఈనెల 17వ తారీఖున అవుట్డోర్ స్టేడియంలో జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్మికుల తో మరియు స్థానికులతో కలిసి 5,000 మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నా మని దానిని కూడా ఈ రోజు లాగా విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... జిల్లాలో అనేక యోగ కార్యక్రమాలు ఇంతవరకు నిర్వహించు కున్నామని, ఈ నెల 21వ తారీకు న జరుగు యోగ కార్యక్రమం లో పాల్గొనే దానికి కర్నూలు జిల్లా నుండి 10 లక్షల 70 వేల మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగా పర్యాటక ప్రదేశాలైన మంత్రాలయం పుణ్యక్షేత్రం , ఓర్వకల్లు రాక్ గార్డెన్స్ , జగన్నాథ గట్టు , కొండారెడ్డి బురుజు మొదలగు ప్రదేశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించుకుని యోగాతో పాటు టూరిజమును కూడా అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎన్సిసి కమాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్సిసి క్యాడెక్స్ ను యోగాలో భాగస్వాములను చేసి మమ్ములను ఉత్సాహపరిచినందుకు ధన్యవాదాలు తెలుపుతూ భారత్ మాతాకీ జై , ఆంధ్ర ప్రదేశ్ కి జై అనే నినాదాలను సభికులతో పలికించారు.జిల్లా టూరిజం అధికారి యోగా కార్యక్రమాల ఇన్చార్జి విజయ మాట్లాడుతూ జిల్లాల్లో జరిగే ప్రతి యోగా కార్యక్రమంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఇందులో సహకరించిన అందరికీ, పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పారిశుద్ధ కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ధన్యవాదములు తెలిపిన సిఐటి నాయకత్వం




**అనంతపురం 13**యాక్సిడెంట్ ఆయన పారిశుద్ధ కార్మికుడు సుంకన్నకు మొత్తం వైద్యం ఖర్చు బాధ్యతగా తీసుకొని సుంకన్న కుటుంబానికి అండగా నిలిచిన అనంతపురం శాసనసభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ఔట్సోర్సింగ్ పారిశుద్ధ కార్మికుడు ఉదయం విధులు నిర్వహిస్తుండగా రాపిడో టూవీలర్ డ్రైవర్ అతి వేగంగా వచ్చి సుంకన్నను గుద్దడంతో అక్కడకక్కడే స్పృహ తప్పి పడిపోయినసుంకన్నపక్కనే విధులు నిర్వహిస్తున్న తోటి కార్మికులు హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగినది సమాచారం తెలుసుకున్న అనంతపురం శాసనసభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ హాస్పిటల్ కి వెళ్లి ఐ సియూ లో ఉన్న సుంకన్నను పరామర్శించి చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాన్ని చూసిన వెంటనే చలించి వైద్యం సంబంధించిన ఖర్చు అంతా నేను బాధ్యతగా తీసుకుంటానని సుంకన్న కు ఇద్దరు ఆడపిల్లలు ఒక కుమారుడు ఆ కుటుంబానికిఅండగాఉంటాననిపారిశుద్ధకార్మికుడుసుంకన్నకుఎల్లవేళలాతోడుఉంటాననిప్రధానంగా నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులందరికీ అండగా ఉంటూ వారి న్యాయమైన సమస్యల పైన దిశగా అడుగులు వేస్తామని కార్మికుల కుటుంబాలు నా కుటుంబముగా భావిస్తానని తెలియజేయడం జరిగింది అక్కడే ఉన్న సిఐటియు నాయకత్వం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు నగర కార్యదర్శి సాకే తిరుమలేష్ శాసనసభ్యులుఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేయడం జరిగినదిం

## విద్యా మిత్ర కిట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జెసి




**తాడిపత్రి పతినిధి:13** తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి పెద్ద పప్పూరు మండలం జూటూరు గ్రామం నందుఈ రోజు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా జెసి అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని గతంలో నేను కూడా విద్యార్థినేనని ఆ చదువు ద్వారానే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానని ఎమ్మెల్యే అన్నారు. కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి మన ఎదుగుదలకు మూలం అయిన విద్యపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.ం

## నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన గుంటుపల్లి హరిబాబు



**నంద్యాల జిల్లా** :నంద్యాల టేక్కే మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డ్ చైర్మన్గా గుంటుపల్లి హరి బాబు బాధ్యతలు స్వీకరించారు అనంతరం కార్యాలయ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ సందర్భంగా నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు . రైతులకు ఏ కష్టం వచ్చినా నేను ముందుండి సమస్యను పరిష్కరిస్తానన్నారు.ఈ బాధ్యత తీసుకున్న అనంతరం మరింత బాధ్యత నాపై పెరిగిందని రైతులకు కచ్చితంగా అండగా ఉంటామన్నారు.అలాగే నాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి,ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారికి , మంత్రులు నారా లోకేష్ గారికి,ఎన్ఎండి ఫరూక్ గారికి మరియు టీడీపీ నాయకులకు,అధికారులకు, శ్రేయోభిలాషులకు అందరికీ రుణపడి ఉంటానని తెలిపారు.

## ముమ్మరంగా వాహన తనీఖీలు చేపట్టిన సీఐ కౌలుట్లయ్య




**అనంతపురం 13** శింగనమల నియోజకవర్గంలోని శింగనమ లనార్పల గార్లదిన్నె మండలాల వ్యాప్తంగా అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపి యస్ ఆదేశాలతో వాహన తనిఖీలు చేపట్టి నట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియ జేశారు.మూడు మండలాలలోను ఎస్సైలు విజయ్ కుమార్ సాగర్ గౌస్ మహమ్మద్ భాషా వారి సిబ్బంది పరిధుల్లో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు.రాత్రి సమయంలోను తెల్లవారుజామున డ్రైవర్లు వాహనం నడిపే సమయంలో నిద్రమత్తు నుండి రక్షించుకోవడానికి నీటితో ముఖం తుడుచుకోవడంతో పాటు టీ,కాఫీ సేవించి నిదానంగా వాహనాలు నడుపుకుంటూ వెళ్ళాలనీ సూచించారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్ మైనర్ డ్రైవింగ్ ఓవర్లోడింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ ఫోన్ డ్రైవింగ్ ఆటో సైడ్ సిట్టింగ్ డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్ అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించినట్లు సీఐ తెలియజేశారు.

## తాసిల్దార్ ను కలిసిన ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్



**రామాపురం ఎ జూన్ 13**రామాపురం మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ వెంకటేశ్వర్లను గురువారం సరస్వతి పల్లి టిడిపి నాయకులు పిల్లిండ్ల లక్షుమయ్య సాగినాల లక్ష్మీనారాయణ ఎంపీపీ పాఠశాల చైర్మన్ లు శాలవ కప్పి అభినందించారు. ఈ సందర్భంగా మండలంలోని భూ సమస్యలు పైన చర్చించారు .భూ సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టి చూడాలని పరిష్కరించి మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకరిస్తానని తాసిల్దారు తెలియజేశారు.

# రక్త దానంతో ప్రాణదానం : ఐక్యతతో జీవితాలకు సురక్ష

**(14 జూన్ : ప్రపంచ రక్త దాతల దినోత్సవం" సందర్భంగా)**

కృత్రిమంగా ప్రయోగశాలలో యతయారు చేయలేని అమూల్య జీవన పదార్థం రక్తం. రక్తానికి ప్రత్యామ్నాయం లేదు. రక్త విధుల కు సత్సమానం లేదు. అనుక్షణం జీవ కణజాలానికి అవసరమైన ఆక్సిజన్ను ఒసరఫరా చేస్తూ, వ్యర్థ పదార్థాలను విసర్జించే అమూల్య విధులను నిర్వహిస్తున్న రక్తం జీవితాలకే ఆధారం అవుతున్నది. ఒక వ్యక్తి ప్రమాదాలు, తీవ్ర వ్యాధులు, ప్రసవాలు, రక్తహీనత కలిగిన వ్యక్తులు, ఎముకల మజ్జ లోపాలు, శస్త్రచికిత్సలు,ఇతర అత్యవసర సందర్భాల్లో రక్తం అందించాల్సి వచ్చినపుడు ఏమీ ఆశించకుండా స్వచ్ఛందం రక్త దాతలు దేవుళ్ల రూపంలో కలిపిస్తారు.రక్తం దానం చేయడంతో ప్రాణాలు నిలబడతాయి, కుటుంబాలు నిలుస్తాయి. సమయానికి రోగికి సురక్షిత రక్త దాత భగవంతుడి ప్రతిరూపంగా దొరకడం ఓ అదృష్టం. రక్తం దొరక్క ప్రాణం పోవడం పౌర సమాజానికి అవమానకరం, ఆక్షేపణీయం. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల రోగులు రక్త దాతల అమూల్య సేవలతో ప్రాణాలను నిలుపుకుంటున్నారు.

**ఐక్యతతో రక్తదానం - ప్రాణదాన నినాదం :**

ప్రాణ దాతలుగా విశేష కృషి చేస్తున్న స్వచ్ఛంద రక్త దాతలకు కృతజ్ఞతలు సమర్పించడం,నూతన రక్త దాతలను ప్రోత్సహించడం, రక్తదానం పట్ల అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రతి ఏట 14 జూన్ రోజున ఐరాస – ప్రపంచ ఆరోగ్య సంస్థ – రెడ్ క్రాస్ సొసైటీల సమైక్య చొరవతో 2004 నుంచి ప్రపంచవ్యాప్తంగా "ప్రపంచ రక్త దాతల దినోత్సవం (వరల్డ్ బ్లడ్ డోనార్స్ డే)" నిర్వహించడం జరుగుతోంది.రక్త గ్రూపులు ఏ, బి, ఓ అను వర్గాలుగా ఉంటాయని కనుగొన్న నోబెల్ పురస్కార గ్రహీత "కార్ల్ ల్యాండ్స్టేయినర్"పుట్టిన రోజు 14 జూన్ రోజున ఈ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ రక్త దాతల దినం ఇతివృత్తంగా "రక్త దానం, ఆశలు నిలుపుదాం : ఐక్యతతో ప్రాణ దానం చేద్దాం" అనబడే అంశాణి తీసుకున్నారు. ప్రపంచ రక్తదాతల దినం వేదికగా రక్త దాన శిబిరాల నిర్వహణ, రక్త దాతల నిస్వార్థ సేవలను గుర్తించడం, విద్యాలయాల్లో సెమినార్లు లేదా కార్యశాలలు,అవగాహన ర్యాలీలు, సెలబ్రిటీలతో ప్రచారాలు, వీధి నాటికలు, ఫ్లాష్ మాబ్స్, సామాజిక మాధ్యమ ప్రచారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వాలు/ఏన్జీఓలు/పౌర సమాజం/అంతర్జాతీయ సంస్థల సమన్వయం లాంటి అంశాలను నిర్వహించాలి లేదా అవగాహన పరచాలి.

**ఎవరు, ఎప్పుడు రక్త దానం చేయవచ్చు :**

రక్తం, ప్లేట్లెట్స్ లాంటి ఇతర రక్త ఉత్పత్తుల దాతల కొరత భారత్ను పట్టి పీడిస్తున్నది. యువ జనాభా అధికంగా ఉన్న దేశంలో రక్త కొరత ఏర్పడడం సోచనీయం. 18 నుంచి 65 ఏండ్ల వయస్సు ఉన్న ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు ఎప్పుడైనా రక్తదానం చేయవచ్చు. ప్రతి 3 నెలలకు ఒకసారి పురుషులు, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి మహిళలు రక్తదానం చేయవచ్చు. రక్తదాత శరీర బరువు 45 కెజీలకు మించి ఉండాలి. రక్తంలో కనీస హిమోగ్లోబిన్ 12.5 గ్రా/డిఎల్ ఉండాలి. రక్తదానం వల్ల దాతకు పలు ప్రయోజనాలు కలుగుతాయి. దాత శరీరంలో రక్త రాళ్ళు (బ్లడ్ స్టోన్స్) ఏర్పడకుండా అడ్డుకోవడం, దాత ఆరోగ్యానికి ఊతం లభించడం, దాత మానసిక సంతృప్తి పెరగడం, ప్రాణ దానం చేశాననే భావనతో సంతృప్తి లభించడం, గుండె ఆరోగ్యం మెరుగుపడడం, నూతన రక్త కణాలు ఉత్పత్తి కావడం లాంటి ప్రయోజనాలు రక్త దాతలకు కలుగుతాయి.

**యువభారతంలో రక్త దాతల కొరత :**

ప్రపంచవ్యాప్తంగా సాలీనా దాదాపు 120 మిలియన్ల రక్తదానాలు, భారత్లో 11.45 మిలియన్ల రక్త దానాలు జరుగుతున్నాయని తెలుస్తున్నది.భారత్లో 13 మిలియన్ల రక్త దానాల అవసరం ఉంది. అనగా, మన భారత్లో 12 లక్షల యూనిట్ల రక్త కొరత ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా 170 దేశాల్లో 12,700 బ్లడ్ బ్యాంకులు పని చేస్తున్నాయి. సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి 1000 మందిలో 33 రక్తదానం చేస్తుండగా, భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నలుగురు మాత్రమే రక్త దానానికి ముందుకు వస్తున్నారు. ప్రభుత్వాలు, బ్లడ్ బ్యాంకులు, ఆసుపత్రులు, స్వచ్ఛంద సేవకులు, ఉన్నత విద్యా సంస్థలు కలిసి ప్రపంచ రక్త దాతల దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ అవగాహన కల్పించాలి.ఢిల్లీ లాంటి నగరాల్లో అవసరం కన్న అధికంగా రక్త దాతలు, బీహార్ లాంటి రాష్ట్రాల్లో రక్తదాతల తీవ్ర కొరత కనిపిస్తున్నాయి. రక్త దానంతో పాటు అవయవ దానాలు, పార్థివ గేహ దానాలను కూడా ప్రోత్సహించాలి, కొన ఊపిరితో ఉన్న అభాగ్యుల శ్వాసను నిలపాలి.ప్రతి యువకుడు సాలీనా కనీసం 2 లేదా 3 సార్లు రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలి.ముఖ్యంగా అత్యవసర సమయాల్లో రోగులకు రక్తం అవసరం అయినపుడు సంబంధిత రక్త గ్రూపు కలిగిన దాతలు ముందుకు రావాలి, మరో ప్రాణం నిలపడానికి వచ్చిన అద్భుత అవకాశాన్ని తీసుకోవాలి. రక్త కొరతతో ప్రాణాలు పోకుండా యువ దాతలు నడుం బిగించాలి.అభాగ్యుల ప్రాణాలు నిలుపడానికి డబ్బు మాత్రమే అవసరం కాదని, నిరుపేద యువకుడు కూడా రక్త దానం చేసిన మరొకరి ప్రాణం నిలుపవచ్చని తెలుసుకోవాలి. అత్యధిక యువత ఉన్న భారతంలో రుధిర కొరత వేధించడం అవమానకరం అని భావిద్దాం, స్వచ్ఛంద రక్తదాతలుగా మారుదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ పాలన అమృతకాలం.. దేశ వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టింది

**సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, సబ్ కా సాత్ , సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ ధ్యేయంగా మోదీ ప్రభుత్వ 11ఏళ్ల ప్రస్థానం... దిగ్విజయ ప్రయాణం.. 11 ఏళ్ల లో , ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి , ప్రపంచానికి చూపించిన మోడీ... గ్లోబల్ లీడర్ గా ప్రధానికి గుర్తింపు... స్టేట్లో కాంగ్రెస్ ఫెయిల్యూర్ గవర్నమెంట్... బిజెపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజి ఆచారి**



2014 లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిందని, 11 ఏళ్ల మోదీపాలన అమృత కాలం లాంటిదని , ఇన్నేళ్లలో ప్రధాని మోదీ భారతదేశ దిశా దశ మార్చేసి , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టారని, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా ,సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ ధ్యేయంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రస్థానం దిగ్విజయంగా కొనసాగుతుందని బిజెపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం-సంకల్ప సాకారం పేరిట చేపట్టిన ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో తల్లోజు ఆచారి మీడియాతో మాట్లాడారు.వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ భారత్ తో , వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి , రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, ఎన్నో చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు . డబల్ ఇంజన్ సర్కార్ తో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కోఆర్డినేషన్ తో బిజెపి పాలిత రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజానీకాన్ని మోసం చేసిందని విమర్శించారు. ఏ ఒక్క గ్యారెంటీని, ఏ ఒక్క హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సక్రమంగా అమలు చేయలేకపోయిందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ ను విశ్వసించడం లేదని,రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ఎస్,కాంగ్రెస్లను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ అభివృద్ధికి బిజెపి కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులు, వివరాలను ఆయన ఈ సందర్భంగా సమగ్రంగా వివరించారు.తెలంగాణ లో బిజెపి ప్రభుత్వం రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎలక్షన్స్ రిజల్ట్స్ ఇందుకు నిదర్శనం అన్నారు.ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పార్టీ క్యాడర్ నిరంతరం రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడానికి తగిన కృషి చేయాలన్నారు. మీడియా సమావేశానికి ముందు 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ ప్రస్థానంపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబి షన్ స్టాల్ ను తెల్లోజు ఆచారి ప్రారంభించారు.అలాగే వివిధ రంగాల ప్రొఫెషనల్తో మీటింగ్ జరిగింది.ప్రొఫెషనల్ మీటింగ్లో పలువురు మోడీ ప్రభుత్వ పనితీరు పై ప్రశంసలు కురిపిస్తూ మాట్లాడారు.ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ, మాజీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గీతా మూర్తి, మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి రాజేంద్రప్రసాద్,ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,బత్తుల లక్ష్మీనారాయణ,మాడ వెంకటరెడ్డి, సీనియర్ నాయ కులు కన్నబోయిన ఓదెలు, ప్రోగ్రామ్ ఇన్చార్జి గుజ్జ శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ పాలసీకి ఇంత జాప్యమా?

**వెంటనే ప్రకటించి అర్హులందరికీ వెంటనే కార్డులివ్వాలి డబ్ల్యూజేఐ జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలుస్తాం పాత చట్టాలను సవరించాలి**



**హైదరాబాద్:** తెలంగాణలో జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇచ్చే విధి విధానాలను వెంటనే ప్రకటించి , అర్హులైన అందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు.అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు.తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పటిష్ఠమైన ఇన్సూరెన్స్ , ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని,టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు.సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి,ఈ అంశాలపై ప్రధాని మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు.ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు.ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ఉంటేనే సమాజంలో వారిపట్ల గౌరవం పెరుగుతుందన్నారు. వారు దేశహితం కోసమే పని చేయాలని సూచించారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) దేశంలోని 16 రాష్ట్రాల్లో పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, దేశంలోని అన్ని రాష్ట్రాలలో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్ కు అనుబంధంగా పని చేస్తున్నామని, త్వరలో నేపాల్ కు కూడా విస్తరించబోతున్నట్లు వెల్లడించారు.

నేడు విద్యా సదస్సు, పాత్రికేయులకు పురస్కారాలు

జాతీయ విద్యావిధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

# వైద్యరంగంలో గౌరవనీయ వ్యక్తి డాక్టర్ భూంరెడ్డి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..**



ప్రముఖ వైద్య నిపుణులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ భూంరెడ్డి అకాల మరణం బాధాకరమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రోజున కరీంనగర్ బిజెపి శ్రేణులతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి డాక్టర్ భూ%శీ%రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్య రంగంలో భూంరెడ్డి పేరు తెలియని వాళ్ళు ఉండరని, . వైద్య రంగంలో గౌరవనీయ వ్యక్తి డాక్టర్ భూ%శీ%రెడ్డి అని కొనియాడారు. కరీంనగర్ లో మొట్ట మొదటి ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించారన్నారు.స్వతహాగా సర్జన్ అయిన డాక్టర్ భూంరెడ్డి తన దగ్గరకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించే వారిని తెలిపారు. దాతృత్వంతో నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించి , వారి మన్నలను పొందిన మహానుభావుడు డాక్టర్ భూంరెడ్డి అని కొనియాడారు. డాక్టర్ భూంరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

## తల్లికి వందనం పథకంతో ప్రజల్లో ఆనందం

**ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర.**



**పార్వతిపురం మన్యం జిల్లా జూన్ 13** పార్వతీపురం : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకం అమలు చేయడంతో సమాజంలో అన్ని వర్గాల ప్రజల్లోనూ ఆనందం వ్యక్తం అవుతుం దని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. ఈ పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంతమంది చదువుకుంటున్న పిల్లలు ఉన్నా అందరికీ పథకాన్ని వర్తింపజేస్తూ ఒక్కొక్కరికి 15వేల రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేయడంతో తల్లులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అన్ని హామీలను అమలు చేస్తున్న రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వం పట్ల ప్రజల్లో ఆదరాభిమానాలు మరింత పెరిగాయని పేర్కొన్నారు త్వరలోనే రైతు భరోసా మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు కానున్నాయని తెలిపారు. ప్రభుత్వం పట్ల ప్రతిపక్షం చేస్తున్న కుట్రలను ప్రజలు గుర్తిస్తున్నారని సరైన సమయంలో తగువిధంగా బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర స్పష్టం చేశారు

## సాలూరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ గా డి.శ్రీనివాస ఆచారి నియామకం



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 13,** సాలూరు ప్రభుత్వ ఐటిఐ కి కొత్త ప్రిన్సిపాల్ గా డి. శ్రీనివాస ఆచారి బదిలీ పై వస్తున్నారు.గతంలో రాజాం లో పనిచేసిన ప్పుడు... అక్కడ సైట్, బిల్డింగ్ తయారు ఆగుటకు... ప్రత్యేక కృషి చేశారు..... అలాగే నర్సీపట్నంలో చాలా అభివృద్ధి పనులు చేపట్టారు.... ప్రభుత్వం ఉత్తర్వులు అనుసరించి శిక్షణ ఇస్తూ...విద్యార్థులు అందరికి ఉపాధి కల్పించడంలో చాలా కృషి చేశారు.ఇలాంటి ఆఫీసర్ సాలూరు గవర్నమెంట్ ఐ టి ఐ కి రావడం వలన అటు శిక్షణ అభివృద్ధి మరియు ఐ టి ఐ కి సొంత బిల్డింగ్ వస్తుంది అని సిబ్బంది సంతోషం వెళ్ళిబుచ్చారు....జూన్ 18న బుధవారం జరిగే క్యాంపస్ ప్లేసెమెంట్ లో అందరూ విద్యార్థులు హాజరు కావాలని, హాజరు అయిన ప్రతీ విద్యార్థి కి ఆఫర్ లెటర్ ఇచ్చి పంపిస్తామని హామీ ఇచ్చారు.ఈ ప్లేస్మెంట్ కార్యక్రమం లో పాటిల్ గ్రూప్ వారు..ఎల్ అండ్ టి వారు, కార్బన్ రిసార్ట్స్ లిమిటెడ్ వారు పాల్గొంటునట్లు ప్లేసెమెంట్ ఆఫీసర్ కోట్ల శ్రీనివాసరావు తెలిపారు.

## నకిలీ విత్తనాలాను అరికట్టి నాణ్యమైన విత్తనాలు అందించాలి

**నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.**
**సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న.**




**గార్ల: జూన్ 13** సప్సీడల ద్వారా రైతులకు ఎరువులు అందించాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సకాలంలో రైతులకు ఎరువులు విత్తనాలు మొదలగు అన్ని అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.పంటల పట్ల రైతులకు అవగాహన పెంపొందించాలి.బ్యాంకుల్లో రైతులకు రుణాలు అందించాలి.వ్యవసాయ సీజన్ ప్రారంభం అయ్యింది యాసంగి పండించిన రైతులకు బోనస్ రాకపోవడంతో రైతులందరూ ఆందోళనలో ఉన్నారన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులక బోనస్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కట్టెభోయిన పిచ్చయ్య,చౌకాల బిక్షం,కట్టెభోయిన శ్రీను,మాగం లోకేష్ తదితరులు పాల్గొన్నారు

## తులసికి పాలు, చెరకురసం ఈ రోజుల్లో సమర్పించండి.. జీవితంలో డబ్బులకు కొరత ఉండదు..

తులసి మొక్కకు సనాతన ధర్మంలో విశేషమైన ప్రాముఖ్యత ఉంది. ఈ తులసి మొక్కను ప్రధానంగా హిందూ కుటుంబాలలో పూజిస్తారు. కొన్ని ప్రత్యేక రోజులలో తప్ప ప్రతిరోజూ తులసికి నీటిని కూడా సమర్పిస్తారు. మత విశ్వాసాల ప్రకారం ఇలా చేసిన వ్యక్తిపై శ్రీ విష్ణువు, లక్ష్మీ దేవి ఆశీస్సులు ఉంటాయని నమ్మకం. అయితే తులసి పూజ సమయంలో ఏ వస్తువులను సమర్పించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుందో తెలుసుకుందాం..తులసి లక్ష్మీ దేవికి సంబంధించినదని నమ్ముతారు. తులసిని విష్ణువుకు కూడా ప్రియమైనదిగా భావిస్తారు. తులసిని ప్రతిరోజూ సరైన పద్ధతిలో పూజించే ఇంట్లో ఆనందం, అదృష్టానికి కొరత ఉండదని నమ్ముతారు. అటువంటి పరిస్థితిలో ఇంట్లో ఆనందం, శ్రేయస్సుతో కూడిన తులసి ఆశీర్వాదాలను పొందడానికి నీటితో పాటు తులసి మొక్కకు మీరు ఏమి అందించవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. ఇలా తులసి అనుగ్రహం కోసం వీటిని సమర్పించడం వలన మంచి ఫలితాలను పొందుతారు.తులసికి నీటితో పాటు తులసికి పచ్చి పాలను కూడా సమర్పించవచ్చు. గురువారం , శుక్రవారం తులసికి పచ్చి పాలను సమర్పించడం ద్వారా మీరు మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. ఇలా చేయడం ద్వారా శ్రీ మహా విష్ణువు, లక్ష్మీదేవి ఆశీస్సులను పొందవచ్చు. ఇలా చేయడం వలన ఆ ఇంట్లో తులసి ఆశీర్వాదంతో ఆనందం, శ్రేయస్సు కలుగుతుందని నమ్మకం.నీటితో పాటు.. తులసికి చెరకు రసం నైవేద్యం పెట్టడం ద్వారా కూడా ప్రయోజనాలను పొందవచ్చు. ప్రతి నెల పంచమి తిథి రోజున తులసికి చెరకు రసం నైవేద్యం పెట్టడం మరింత ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఇది సాధకుల కష్టాలన్నింటినీ తొలగిస్తుంది. కుటుంబంలో ఆనందం, శ్రేయస్సును తెస్తుంది.పూజ సమయంలో మీరు తులసి మాతకు కొన్ని వస్తువులను కూడా సమర్పించవచ్చు .. తద్వారా లక్ష్మీదేవి ఆశీస్సులు మీపై ఉంటాయి. దీని కోసం, మీరు తులసికి ఎరుపు రంగు చునారి, అలంకరణ వస్తువులను కూడా సమర్పించవచ్చు. దీని ద్వారా లక్ష్మీదేవి మీకు సిరి సంపదలను శ్రేయస్సును ప్రసాదిస్తుంది.అయితే ఇలా తులసి మొక్కకు నీటిని సమర్పించడానికి నియమాలున్నాయి. ప్రతి ఉదయం స్నానం చేసిన తర్వాత పూజా కర్మ చేసిన తర్వాత తులసికి నీటిని సమర్పించాలి. నీటిని సమర్పించడానికి రాగి లేదా ఇత్తడి కుండను ఉపయోగించడం మరింత పవిత్రంగా పరిగణించబడుతుంది.ఆదివారం, ఏకాదశి నాడు తులసికి నీటిని సమర్పించకూడదని నమ్మకం. కనుక ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించండి. అంతేకాదు తులసి అనుగ్రహం కలగాలంటే.. పొరపాటున కూడా కొన్ని రకాల వస్తువులను తులసికి సమర్పించవద్దు. లక్ష్మీదేవికి ఆగ్రహం కలుగ వచ్చు. ఇంట్లో ఇబ్బందులు ఏర్పడవచ్చు.

## అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభం పిల్లలకు తొలిరోజే ఎగ్ బిర్యానీ

**అంగన్వాడి టీచర్లు విమల,ఉమాలతో కలిసి చిన్నారులకు (చిక్కి) పల్లిపట్టీలు పంపిణీ చేసిన మేజర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ తిరుపతి**



**సిర్పూర్ టౌన్:జూన్ 13** జిల్లా ప్రతినిధి కబీర్ అహ్మద్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండ లంలో వేసవి సెలవుల తర్వాత అంగన్వాడి కేంద్రాలు పున:ప్రారంభం కావడంతో అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు విద్యార్థు లకు స్వాగతం పలికారు. తొలి రోజు విద్యార్థులు ఉత్సాహంగా అంగన్వాడి కేంద్రాలకు రావడంతో మండలంలోని జై భీమ్ నగర్ అంగన్వాడి సెంటర్ లో అదేవిధంగా సోన్ పెట్ అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ టీచర్లు విమల,ఉమా హెల్పర్లతో కలిసి మొదటి రోజు చిన్నారులకు ఎగ్ బిర్యానీ వడ్డించారు.అదేవిధంగా ప్రభుత్వం నుండి సరఫరా అవుతున్న(చిక్కి)పల్లిపట్టి లను ఈరోజు జై భీమ్ నగర్,సోన్పేట్ అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు విమల, ఉమాలతో కలిసి చిన్నారు లకు పంపిణీ చేసిన మేజర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ తిరుపతి అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు మెనూలో ఎగ్ బిర్యానీ పెట్టడంతో చిన్నారులు వారి తల్లి దండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అంగన్వాడీ టీచర్లు విముల,ఉమా మాట్లాడు తూ!మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశా ల మేరకు అంగన్వాడి కేంద్రాలు పునర్ ప్రారంభం సందర్భంగా ప్రత్యేకంగా మధ్యాహ్న భోజనంలో ఇటీవల ఫుడ్ మెనూలో మార్పులు చేసి వారానికి రెండు,మూడు సార్లు ఎగ్ బిర్యానీ వడ్డించాలని ఆదేశాలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి హెల్పర్లు చిన్నారులు,వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జలపాతాలకు పర్యటక కేంద్రాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి కు వినతి పత్రం సమర్పించిన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టీకానంద్,గోడిసెల కార్తీక్**

**ఆసిఫాబాద్:జూన్13,**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జలపాతాలు మరియు పర్యాటక కేంద్రాలను అభివృద్ధి కొరకు నిధులుమంజూరు చేసి అభివృద్ధి చేయాలని అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారికు వినతి పత్రం సమర్పించిన అనంతరం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టికనంద్ గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ! జిల్లా వ్యాప్తంగా చాలా జలపాతాలు పర్యాటక కేంద్రాలు ఉన్నాయి వాటికి ప్రత్యేక నిధులు కేటా యించి అభివృద్ధి చేస్తే పర్యాటకులు ఎక్కువమంది వచ్చే అవకాశం ఉంది మరియు జిల్లాకు ఎక్కువగా రాబడి పెరుగుతుందని అన్నారు. చింతల మాదాల జలపాతం ఉల్లిపిట్ట సంతుల గుండం మరియు గుండాల జలపాతం వాంకిడి మండలంలోని జలపాతాలు వాటితో పాటు పర్యటక కేంద్రాలు ఆడ ప్రాజెక్ట్ మర్లవాయి జోడేఘాట్ ప్రాణహిత ప్రాజెక్ట్ వంటివి జిల్లాలో ఉన్నాయని వాటిని అభివృద్ధి చెయ్యక చాలామంది పరాటకులు రావడానికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వర్షాకాలం కావున జలపాతాలను దృష్టిలో పెట్టుకొని త్వరలో మహిళల కొరకు ప్రత్యేక గదులు మరియు మూత్రశాలలు ఏర్పాటు చేసి పర్యటకులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని మరియు జలపాతాల చుట్టూ ప్రత్యేక కంచెలు ఏర్పాటు చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడు తూ ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తాము వాటితో పాటు ప్రత్యేక నైట్ వాచ్మెన్ ఉండేటట్లు చూస్తామని అన్నారని అదేవిధంగా జిల్లా ఫారెస్ట్ అధికారుల తో మాట్లాడి అభివృద్ధి చేసేలా చూస్తామని అన్నారని మరియు



జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడి ప్రత్యేక పర్యవేక్షణ ఉండేటట్లు చూస్తామని రాత్రిపూట వాచ్మెన్ ఉండేటట్లు చూస్తామని అన్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టికనంద్ గోడిసెల కార్తీక్ జిల్లా ఉపాధ్యక్షురాలు చాపిడి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**ఓదెల: జూన్ 13** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ దాకా కొట్లాడిన తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయా లని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో, జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వినతి పత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని చెప్పింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల గురించి ఆలోచించి ఉద్యమకారుల అందరికీ న్యాయం చేయాలని కోరారు.తెలంగాణ ఆవిర్భావ



దినోత్సవం జూన్ రెండున రాష్ట్రం రావడం గల కారణమైన ఉద్యమకారులకు మరియు ఉద్యమ సమయంలో అండగా నిల బడ్డ జర్నలిస్టులకు ఘనంగా సన్మానించాలని కోరారు. జిల్లా లో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారుల చరిత్ర పుస్తకాలలో లిఖించబోతున్నామని, ఉద్యమకారుల చరిత్రను భవిష్యత్ తరాల కు అందించాలని ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఉద్యమకారులందరూ కార్యక్రమానికి సహకరించి,మద్దతు ఇవ్వాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు,శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, ధర్మపురి శాసన సభ్యులు లక్ష్మణ్ కుమార్, గడ్డం వంశీ కృష్ణ, మీద తమకు పూర్తి విశ్వాసం ఉంద ని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తమకు న్యాయం చేస్తుందని నమ్మ కం మీద ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 13ఎన్ఎస్ఆర్ ఆ 40 రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ రమణారెడ్డి

**రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం ఆర్డీఓ రమణారెడ్డి**

**గుర్రంపోడ్: జూన్ 13,** భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు లతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమవుతాయని ఆర్డీఓ రమణారెడ్డి అన్నారు.శు క్రవారం గుర్రంపోడ్ మండలం లోని ముల్కలపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు ఇవ్వలేని వారు ఈనెల 20 వరకు తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వవచ్చని పేర్కొ న్నారు.ఈ సదస్సులో 36 దరఖాస్తులు వచ్చాయి.డిఎస్ పెండింగ్ - 03,సర్వే నంబరు మిస్సింగ్ కేసులు 14, ఎక్స్టెంట్ కరక్షన్ - 05,పేరు మార్పిడి- 05, పెండింగ్ మ్యూటేషన్ - 01, ఇతరాలు -08 వచ్చాయి. ప్రధానంగా సదస్సుకు వార సత్వ, హద్దు పంచా యతీలు,భూములు ఎక్కువ,తక్కువ రికార్డుల్లో నమోదు కావడం తో వివాదాలు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ ఎండీ ఫరీరుద్దీన్,




రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నజీర్, హకీం, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక అవక తవకలపై విచారణ జరిపి న్యాయం చేయండి...ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల మహిళల ఆవేదన...

**ఇందిరమ్మ కమిటీని రద్దుచేసి ప్రభుత్వ అధికారులకు బాధ్యత ఇవ్వాలి.**
**నిబంధనలకు విరుద్దంగా ఇండ్ల ఎంపిక నిరుపేదలకు శాపంగా మారిన ఇందిరమ్మ కమిటీలు..**

**బెజ్జూర్:జూన్ 13..**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండల కేంద్రంలో నివాసం ఉంటున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళలు ఇండ్ల మంజూరు లో తీవ్ర అన్యాయం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు మహిళలు పోచక్క, చంద్రక్క, మందూరి తారబాయ్, సాయినాథబేగం, ఇమ్రానా బేగం, జహీదా బేగం మీడియాను ఆశ్రయించి మాట్లాడుతూ.. రెక్కడితే డొక్కాడని బీద మహిళలు, కవర్లు కప్పిన ఇండ్లలో ఉంటున్నా మని, వర్షకాలం లో ఇబ్బందులు అవుతుందని, బాధలను విన్నవిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమిటీ వారు, వారివారి అను చరుల, నాయకుల పేర్లు రాసుకుంటున్నారుని, నిరుపేదలను పట్టించుకోవడం లేదని 10సంవత్సరాలనుండి ఎదురుచూస్తున్న




ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఎదురుచూసి ఆశపడితే నిరాశ మిగిలిందని, ప్రజా పాలన ప్రజల పాలన అంటూ ఇచ్చిన హామీలు నెరవేరకుండా తొంగలో తొక్కి ఇందిరమ్మ కమిటీ వారు లబ్దిపొందుతున్నారని, నిరుపేదలకు ఈ కమిటీ లు శాపంగా మారినాయని, వీటిని రద్దుచేసి ప్రభుత్వ అధికారులకు బాధ్యతలు ఇచ్చి పారదర్శకంగా, జవాబుదారిగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేపట్టి నిరుపేదలకు న్యాయం చేయాలని వేడుకొంటున్నారు. ఏది ఏమైనా మొదటి, జాబితాలో ఇల్లు మంజూరుయిందని, రెండవ జాబితాలో లేదని, మూడవ జాబితాలో అసలేలేదని వాపోయారు. అధికారుల చుట్టూ,కార్యాల యాల చుట్టూ ప్రదక్షణాలు చేసిన ఫలితం లేదని, కార్యదర్శికి, ఎం పి డీ ఓ, ఇందిరమ్మ కమిటీ కి అధికారులకు చెప్పిన ప ట్టించుకోవడం లేదని అధికారులను హెచ్చరించింది.కార్యదర్శిని, ఎంపీడీఓ ను, అధికారులను వివరణ కోరగా మాకేలాంటి అభ్యంతరం లేదని,పై అధికారులు పంపినా ఇందిరమ్మ ఇండ్ల సెలెక్ట్ జాబితాను జీపీ ఆఫీస్ లో బోర్డు పై అతికించమని జాబితా ఫైనల్ జాబితాఅనీ,ఇందిరమ్మ కమిటీ నిర్ణయం మే తుది జాబుతాని వివరణ ఇచ్చరు..ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఒంటరి మహిళలకు, వింతంతులకు, వికలాంగులకు, నిరుపేదల కు మొదటి ప్రాధాన్యత నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులు మహిళలు ఐనా మాకు ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

## పూరీ జగన్నాథ్ రథయాత్రకు వెళ్తున్నారా.. ఈ రెండు వస్తువులు తెచ్చుకోవడం మరచిపోకండి..

ఒడిశాలోని పూరీ జగన్నాథ క్షేత్రం హిందూ పుణ్యక్షేత్రాలలో ముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉంది. భక్తులు ఏడాది పొడవునా జగన్నాథుని దర్శనం కోసం ఆలయానికి వస్తూనే ఉంటారు. అయితే ఆషాఢ మాసంలో జరిగే జగన్నాథుని రథయాత్రలో పాల్గొనేందుకు దేశం నలుమూలల నుంచి మాత్రమే కాదు విదేశాల నుంచి కూడా భక్తులు పూరీ క్షేత్రానికి చేరుకుంటారు. మీరు కూడా జగన్నాథుని రథయాత్రలో పాల్గొనేందుకు వెళ్ళాలనుకుంటున్నారా.. ఈ రెండు వస్తువులను తప్పని సరిగా తెచ్చుకోండి.పూరీ జగన్నాథ క్షేత్రాన్ని వైకుంఠ క్షేత్రం అని పిలుస్తారు. ఇక్కడ వెలసిన దేవుడిని జగన్నాథుడు అంటే ప్రపంచానికి ప్రభువు అని పిలుస్తారు. జగన్నాథుడు శ్రీకృష్ణుని అవతారమని.. ఆయన హృదయం నేటికీ స్పందిస్తుందని భక్తుల నమ్మకం. శ్రీకృష్ణుడు తన సోదరి సుభద్ర, సోదరుడు బల రాముడితో కలిసి జగన్నాథ పురిలో ప్రతిష్టించబడ్డాడు. ఈ విగ్రహాలు చెక్కతో తయారు చేయబడ్డాయి.జగన్నాథ ఆలయంపై భక్తుల విశ్వాసం అచంచలమైనది. ఆషాఢ మాసంలో జరిగే జగన్నాథ యాత్ర రథయాత్రలో పాల్గొనడానికి పూరీకి లక్షలాది మంది భక్తులు చేరుకుంటారు. మీరు కూడా జగన్నాథ రథయాత్రకు వెళ్ళాలని ప్లాన్ చేస్తుంటే.. అక్కడి నుంచి రెండు వస్తువులను తీసుకుని తెచ్చుకోవడం మర్చిపోవద్దు.జగన్నాథుని నిర్మాల్యం ఒకటి జగన్నాథుని నిర్మాల్యం. జగన్నాథుని నిర్మాల్యం అనేది ఒక రకమైన పొడి బియ్యం. దీనిని కైబల్య అని కూడా అంటారు. ఈ బియ్యాన్ని ఎర్రటి వస్త్రంలో కట్టి భక్తులకు ప్రసాదంగా ఇస్తారు. ఏకాదశి రోజున జగన్నాథ ఆలయంలో బియ్యం నైవేద్యం పెడతారు .ఇక్కడ తీర్థయాత్ర చేసేవారు ఏకాదశి రోజున బియ్యం తినడ నిషేధం. భక్తులు జగన్నాథుని ఆశీర్వాదానికి చిహ్నంగా ఇంటికి ఈ బియాన్ని తీసుకువెళతారు. ఇది చాలా పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఈ బియ్యాన్ని ఇంటి స్టోర్ రూమ్లో ఉంచుతారు. ఇంట్లో ఏదైనా పండుగ లేదా కార్యక్రమం జరిగినప్పుడు..ఆహారంలో కొద్దిగా బియ్యం కలుపుతారు. ఇలా చేయడం ద్వారా ఆ సందర్భంలో ఎప్పుడూ ఆహార కొరత ఉండదని నమ్ముతారు. ఒక వ్యక్తి తన నిర్మాల్యాన్ని ఎవరికైనా మరణానికి ముందు దానం చేస్తే.. అతను మోక్షాన్ని పొందుతాడని కూడా నమ్ముతారు. అంతేకాదు కొన్నిసార్లు మరణిస్తున్న వారికి ఈ నిర్మాల్యం ఇస్తారు. ఇలా చేయడం వలన మరణించిన వారు స్వర్గానికి వెళ్తారని నమ్మకం.జగన్నాథుని కర్ర జగన్నాథ రథయాత్ర తర్వాత భక్తులు ఇంటికి తెచ్చుకోవాల్సిన రెండవ వస్తువు కర్ర. ఈ కర్ర ఇంట్లోని దుఃఖం, పేదరికాన్ని తొలగిస్తుందని నమ్ముతారు. దీన్ని ఇంట్లో ఉంచుకోవడం వల్ల కీర్తి, తెలివితేటలు, దీర్ఘాయువు పెరుగుతాయి. ఇంట్లోని పూజా స్థలంలో దీన్ని ఉంచడం శుభప్రదం. ఇంట్లోని ప్రతి సభ్యుడిని ఈ కర్రతో కొట్టే సంప్రదాయం ఉంది.

# ఫ్యామిలీ ఎమర్జెన్సీ.. ఇండియాకు తిరిగొచ్చిన గౌతం గంభీర్




**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెట్ కోచ్ గౌతం గంభీర్.. ఇంగ్లండ్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. ఫ్యామిలీ ఎమర్జెన్సీ వల్ల అతను వచ్చినట్లు తెలుస్తోంది. జూన్ 20వ తేదీ నుంచి ఇంగ్లండ్‌తో అయిదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కావాల్సి ఉన్నది. గౌతం గంభీర్ తల్లికి గుండెపోటు వచ్చినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసింది. ఆమె ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారు. అయితే వచ్చే వారం మళ్లీ గంభీర్ .. ఇంగ్లండ్‌కు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# టీ20ల్లో గేల్ రికార్డును బ్రేక్ చేసిన ఫిన్ అల్లెన్



**న్యూయార్క్:** న్యూజిలాండ్ బ్యాటర్ ఫిన్ దుమ్మురేపాడు. అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్‌లో సెంచరీతో కదం తొక్కాడు. టీ20 క్రికెట్‌లో సరికొత్త రికార్డు క్రియేట్ చేశాడు. ఓక్లాండ్ కొలేసియం స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో శాన్ ఫ్రాన్సిస్‌కో తరపున ఫిన్ అలెన్ ఆడాడు. వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను 51 బంతుల్లో 151 రన్స్ చేశాడు. 296 స్ట్రయిక్ రేట్‌తో అతను బ్యాటింగ్ చేశాడు. అల్లెన్ ఉన్నాయి.ఈ ఇన్నింగ్స్‌తో అల్లెన్ టీ20 క్రికెట్‌లో ఫాస్టెస్ట్ 150 చేశాడు. కేవలం 49 బంతుల్లో అతను మైలురాయి అందుకున్నాడు. 34 బంతుల్లోనే సెంచరీ బాదాడు. టీ20లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన తొలి కివీస్ బ్యాటర్‌గా నిలిచాడతను. టోర్నమెంట్ చరిత్రలో ఫాస్ట్ సెంచరీ చేసిన బ్యాటర్ అయ్యాడు. తాజా ఇన్నింగ్స్‌లో క్రిస్ గేల్‌తో పాటు సాహిల్ చౌహాన్ రికార్డులను అతను బ్రేక్ చేశాడు. టీ20ల్లో ఒకే ఇన్నింగ్స్‌లో గతంలో గేల్, చౌహాన్‌లు అత్యధికంగా 18 సిక్సర్లు బాదారు. ఫిన్ అల్లెన్ ఈ మ్యాచ్‌లో 19 సిక్సర్లు కొట్టి ఆ రికార్డును తుడిచేశాడు.వాస్తవానికి ఆరు నెలల క్రితం ఫిన్ అల్లెన్‌కు ఐపీఎల్ వేలంలో చుదు అనుభవం ఎదురైంది. అల్లెన్‌ను ఒక్క ఐపీఎల్ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. రెండు కోట్ల బేస్ ప్రైజ్‌తో అతను వేలానికి సిద్ధంగా ఉండే. కానీ అతను అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు.

# సన్నాహానికి సై.. నేటి నుంచి ఇంట్రాస్క్వాడ్ పోరు



**బెకెన్‌హామ్(కెంట్):** ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం టీమ్‌ఇండియా అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నది. ఇప్పటికే ఇంగ్లండ్ లయన్స్‌తో రెండు అనధికారిక టెస్టు మ్యాచ్‌ల ద్వారా ఇక్కడి పరిస్థితులపై అవగాహనకు వచ్చిన మన క్రికెటర్లు.. శుక్రవారం నుంచి మొదలయ్యే ఇంట్రాస్వాడ్ మ్యాచ్ ద్వారా మరింత తుదికూర్పుపై అంచనాకు వచ్చే అవకాశముంది. ప్రత్యర్థికి తమ ఎత్తులు ఏమాత్రం అంచనా వేయకుండా ఇండోర్‌నెట్స్ ద్వారా ప్రాక్టీస్ చేస్తున్న టీమ్‌ఇండియా క్రికెటర్లు.. నేటి నుంచి భారత్ 'ఏ'తో నాలుగు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనున్నారు.సన్నాహక మ్యాచ్‌పై బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ మాట్లాడుతూ 'టెస్టు మ్యాచ్‌కు సన్నాహకంగా ఇది ఉపయోగపడనుంది. రోజుకు 90 ఓవర్ల చొప్పున నాలుగు రోజుల పాటు 360 ఓవర్లు ఆడటం ద్వారా ప్లేయర్ల సామర్థ్యాన్ని పరిశీలించే అవకాశం లభిస్తుంది. ఈనెల 20న ఇంగ్లండ్‌తో మొదలయ్యే తొలి టెస్టు కోసం తుది జట్టు కూర్పుపై అంచనాకు వస్తాం.ముఖ్యంగా రవీంద్రజడేజా, కుల్దీప్‌యాదవ్..ఈ ఇద్దరిలో ఎవరిని ఆడించాల నే దానిపై సందిగ్ధత ఉన్నది. దీనికి తోడు ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ మధ్య పోటీ నెలకొన్నది. బుమ్రా ఫిట్‌నెస్‌పై ఎలాంటి ఆందోళనా అవసరం లేదు. పూర్తి స్థాయి మ్యాచ్ ఆడేందుకు అతను సిద్ధంగా ఉన్నాడు' అని పేర్కొన్నాడు

# రేపు అపెక్స్ కౌన్సిల్ కీలక భేటీ!



**ముంబై:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అపెక్స్ కౌన్సిల్ శనివారం కీలక భేటీ కాబోతున్నది. ఐపీఎల్‌లో గెలిచిన జట్లు నిర్వహించే విజయోత్సవ ర్యాలీలకు పాటించాల్సిన మార్గదర్శకాలు, కొత్త నియమ నిబంధనలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు బోర్డు వర్గాల సమాచారం.ఇటీవలే ఐపీఎల్‌లో తొలి ట్రోఫీ నెగ్గిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) నిర్వహించతలపెట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోగా 30 మందికి పైగా తీవ్ర గాయాల పాలైన నేపథ్యంలో బీసీసీఐ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది. ఈ మీటింగ్‌ను వర్చువల్‌గా నిర్వహించనున్నట్లు సమాచారం.ఆర్‌సీబీ ప్రతినిధికి బెయిల్: తొక్కిసలాట ఘటనలో అరస్టైన ఆర్‌సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సొసలెకు కర్నాటక హైకోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసింది. జూన్ 6న కర్నాటక పోలీసులు.. నిఖిల్‌తో పాటు డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్స్‌కు చెందిన ఇద్దరు ప్రతినిధులను అదుపులోకి తీసుకున్న విషయం విదితమే.

## సుచి స్థానంలో రాధాయాదవ్.. ఇంగ్లండ్ సిరీస్‌కు భారత జట్టు ఎంపిక




**ముంబై:** ఇంగ్లండ్ పర్యటన కోసం భారత మహిళల క్రికెట్ జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఈనెల 28 నుంచి మొదలయ్యే టీ20 మ్యాచ్‌లు, 3 వన్డేలు జరుగనున్నాయి. ఇందుకోసం బోర్డు మహిళా సెలెక్షన్ కమిటీ వేర్వేరు జట్లను ఎంపిక చేసింది.ఇటీవలే శ్రీలంకతో సిరీస్ ఆడి గాయపడ్డ యువ క్రికెటర్ సుచి ఉపాధ్యాయ స్థానంలో సీనియర్ ఆల్‌రౌండర్ రాధాయాదవ్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ముందు బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిర్వహించిన సన్నాహక క్యాంప్‌లో సుచి గాయపడిందని బోర్డు ఒక ప్రకటనలో పేర్కొంది.

# భారత్‌లో తొలి రగ్బీ ప్రీమియర్ లీగ్

**హైదరాబాద్, ఆట ప్రతినిధి:** భారత్‌లో తొలి రగ్బీ ప్రీమియర్ లీగ్‌కు వేళయైంది. ఈ నెలలో మొదలుకానున్న లీగ్ ఆధారిత రగ్బీ ఎస్ టోర్నీలో వివిధ దేశాల ప్లేయర్లు బరిలోకి దిగుతున్నారు. అంతర్జాతీయ స్థాయి ప్లేయర్లతో కలిసి తమ ప్రతిభకు మెరుగులు అద్దుకునేందుకు దేశ రగ్బీ ఆటగాళ్లకు మంచి అవకాశమని నిర్వాహకులు పేర్కొన్నారు.జీఎంఆర్ రగ్బీ ప్రీమియర్ లీగ్ కోసం ఇండియన్ రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్(ఐఆర్‌ఎఫ్‌యూ)తో క్యాప్‌జెమిని సంస్థ తమ భాగస్వామ్యాన్ని అందించనుంది. రగ్బీ 7ఎస్ పార్మాట్‌లో జరిగే ఈ లీగ్‌లో ప్లేయర్ల ప్రదర్శన మెరుగు పర్చడం, ఆటగాళ్ల ప్రొఫైల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఈ సంస్థ సహకరించనుంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్ అధ్యక్షుడు రాహుల్ బోస్, జీఎంఆర్ స్పోర్ట్స్ సీఈవో సత్యం త్రివేది, క్యాప్‌జెమిని సీఈవో అశ్విన్ పాల్గొన్నారు

# విమాన ప్రమాద మృతులకు సంతాపం.. లార్డ్స్‌లో నల్లరిబ్బన్లు ధరించిన క్రికెటర్లు




**అహ్మదాబాద్** విమాన ప్రమాదం పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. లండన్‌కు బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే చెట్టును ఢీకొని.. సమీపంలోని వైద్య కళాశాల హాస్టల్ భవనంపై కూలింది. యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన ఈ ఘటనపై పలు దేశాల నాయకులు సంతాపం తెలియజేశారు. లార్డ్స్ మైదానంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడుతున్న ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా ఆటగాళ్లు సైతం సంతాపం తెలిపి.. నల్ల రిబ్బన్లు ధరించారు.గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా బోయింగ్ 787 డ్రీమ్ లైనర్ విమాన ప్రమాదం 241 మందిని పొట్టనబెట్టుకుంది. ఈ నేపథ్యంలో డబ్ల్యూటీసీ ఫైనల్ మూడో రోజు ఆసీస్, సఫారీ ఆటగాళ్లు మృతులకు సంతాపం తెలిపారు. తొలి సెషన్ ప్రారంభానికి ముందు ఇరుజట్ల ఆటగాళ్లు, స్టేడియంలోని ప్రేక్షకులు అందరూ నిల్చొని

## కుప్పకూలిన విమాన షేర్లు.. ఎయిర్ ఇండియా ప్రమాదంతో నష్టాలు






స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి భారీగా పడిపోయిన ఇండిగో షేర్ విలువ బోయింగ్ షేర్లూ ధమాల్ ముంబై, గుజరాత్‌లో జరిగిన ఎయిర్ ఇండియా ఘోర విమాన ప్రమాదం.. దేశీయ స్టాక్ మార్కెట్లనూ ప్రభావితం చేసింది. అహ్మదాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంనుంచి గురువారం మధ్యాహ్నం లండన్‌కు బయలుదేరిన ఫ్లైట్.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. ఈ నేపథ్యంలో అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో నమోదైన ఆయా విమానయాన రంగ కంపెనీల షేర్లు పెద్ద ఎత్తునే అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. మదుపరులు భారీగా పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు.ఇండిగోకు గట్టి దెబ్బదేశీయ విమానయాన రంగ దిగ్గజ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ (ఇండిగో) షేర్ల విలువ భారీగా క్షీణించింది. ఈ ఒక్కరోజే ఎన్ఎస్ఈలో ఇండిగో స్టాక్ ధర రూ.187 పతనమైంది. ఇది కంపెనీ షేర్ విలువలో 3.3 2 శాతానికి సమానం. చివరకు రూ.5,444 వద్ద స్థిరపడింది. ప్రమాద ఘటనతో విమాన ప్రయాణ రక్షణపై ఏర్పడిన భయాలు ఎయిర్‌లైన్ స్టాక్స్‌ను ఒక్కసారిగా సెల్లింగ్ ప్రెషర్‌లోకి నెట్టాయని మార్కెట్ నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.అనుబంధ రంగాల్లోనూ ..విమానయాన అనుబంధ రంగాల కంపెనీల షేర్లూ నష్టాలకు గురయ్యాయి. యునిమెక్ ఏరోస్పేస్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్, భారత్ డైనమిక్స్, తనేజా ఏరోస్పేస్, టాల్ ఎంటర్‌ప్రైజెస్, ఎంటార్ టెక్నాలజీస్, ఆజాద్ ఇంజినీరింగ్ తదితర కంపెనీల షేర్ల విలువ 4.20 శాతం-1.34 శాతం వరకు పడిపోయింది.బోయింగ్ షేర్లు..ప్రమాదానికి లోనైన ఎయిర్ ఇండియా విమా నం.. బోయింగ్ సంస్థది కావడంతో సహజంగానే ఆ కంపెనీ షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. గురువారం అమెరికా స్టాక్ మార్కెట్ల ట్రేడింగ్‌లో ఒకానొక దశలో 8 శాతం వరకు పడిపోయాయి. ఆ తర్వాత కోలుకున్నా.. 5 శాతం నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ఈ ప్రమాదంతో బోయింగ్ విమానాల అమ్మకాలు ప్రభావితం కావచ్చుని, ప్రపంచ దేశాల నుంచి ఆర్డర్లు తగ్గిపోవచ్చన్న అంచనాలు ఈ అమెరికా .సెన్సెక్స్ 823 పాయింట్లు డౌన్‌దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 823.16 పాయింట్లు దిగజారి 81,691.98 వద్ద ముగిసింది. ఇక ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ సైతం 253.20 పాయింట్లు లేదా 1.01 శాతం కోల్పోయి 24,888.20 వద్ద స్థిరపడింది. దీంతో వరుస లాభాలకు బ్రేక్ పడ్డట్టైంది. అంతర్జాతీయ స్టాక్ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, మిడిల్‌ఈస్ట్ దేశాల్లో ఉద్రిక్తతల నడుమ ఉదయం ఆరంభం నుంచే సూచీలు నష్టాల్లో నడిచాయి.ఒక్కరోజే రూ.5.98 లక్షల కోట్లు ఔట్‌స్టాక్ మార్కెట్ నష్టాలతో ఈ ఒక్కరోజే మదుపరుల సంపద లక్షల కోట్ల రూపాయల్లో ఆవిరైపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల షేర్ల విలువ రూ.5,98,759.27 కోట్లు హరించుకుపోయింది. దీంతో మదుపరుల సంపద రూ.4,49,58,383.92 కోట్లకు పరిమితమైంది. అంతర్జాతీయ మార్కెట్లు, వీక్లీ ఎఫ్అండ్‌వో గడువు ముగియడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసినట్లు చెప్తున్నారు.

# విమాన మృతుల కుటుంబాలకు రూ.కోటి..

## పరిహారం ప్రకటించిన టాటా గ్రూప్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్






**అహ్మదాబాద్‌లో** జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలకు టాటా గ్రూప్స్ పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ క్షణంలో తమ బాధ వర్ణనాతీతమని చంద్రశేఖరన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐ 171 విమాన ప్రమాదం విషాద సంఘటనతో తాము తీవ్రంగా వేదనకు గురయ్యామని.. ఈ సమయంలో తాము అనుభవిస్తున్న దుఃఖాన్ని వ్యక్తపరిచేందుకు పదాలు కూడా లేవని పేర్కొన్నారు. తమ ఆలోచలన్నీ ప్రమాదంలో ప్రియమైన వారిని కోల్పోయిన వారి, గాయపడ్డవారి కుటుంబాలతోనే ఉన్నాయని చంద్రశేఖరన్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి రూ.కోటి పరిహారాన్ని ఎయిర్ ఇండియా అందిస్తుందని వెల్లడించారు.

గాయపడ్డ వారి వైద్య ఖర్చులను భరించనున్నట్లు వెల్లడించారు. అవసరమైన మద్దతు అందేలా చూస్తామన్నారు. జేబీ మెడికల్ ఆసుపత్రి హాస్టల్‌ను నిర్మించి ఇస్తామన్నారు. ఈ రోజు తన వృత్తి జీవితంలో అత్యంత విషాదకరమైన రోజని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా విమానం ఏ-171 అహ్మదాబాద్‌లో కూలిపోయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ప్రమాదంలో దాదాపు 186 మంది వరకు చనిపోగా మృతదేహాలను రికవరీ చేశారు. అయితే, ఘోర ప్రమాదం నుంచి ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో ఉన్న ఎయిర్ ఇండియా విమానం గురువారం మధ్యాహ్నం టేకాఫ్ కాగా.. రెండు నిమిషాల్లోనే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కేవలం రెండు సె లోని ఒక మెడికల్ కాలేజీ హాస్టల్ పై టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే కూలిపోయింది. ప్రమాదంలో మిగతా ఎవరూ ప్రాణాలు బయటపడేందుకు అవకాశం లేదని అధికార వర్గాలు తెలిపాయి.

# కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి

**హైదరాబాద్** సింగరేణి తాజాగా కీలక ఖనిజాల అన్వేషణ, పరిశోధన రంగాల్లో తొలి అడుగు వేసింది. ఈ దిశగా సీఎస్ఐఆర్(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్), ఐఎంఎంటీ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. గురువారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నీతి ఆయోగ్ సభ్యుడు, డీఆర్డీవో రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ వీకే సారస్వత్ సమక్షంలో సింగరేణి జీఎం (ఎక్స్‌రేషన్) బీ శ్రీనివాస్, జీఎం(బీడీ అండ్ఎస్పీ) రామదాసు, సీఎస్ఐఆర్, ఐఎంఎంటీ చీఫ్ సైంటిస్ట్..హైడ్రో మెటలర్జీ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేశారు.ఈ సందర్భంగా సింగరేణి చైర్మన్ బలరాం మాట్లాడుతూ%% వ్యాపార విస్తరణలో భాగంగా ప్రభుత్వాల సూచనల మేరకు కీలక ఖనిజాల అన్వేషణలోకి అడుగు పెట్టామన్నారు. ఈ రంగంలో సీఎస్ఐఆర్-ఐఎంఎంటీలు సాంకేతిక సహకారం అందిస్తాయని వెల్లడించారు. సింగరేణి ఓపెన్ కాస్టుల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని తెలిపారు. అలాగే ఎన్టీపీసీ నుంచి విద్యుత్ ఉత్పత్తి సమయంలో విడుదలయ్యే ఫ్లైయాష్‌లోనూ ఈ మూలకాలను కనుగొన్నారన్నారు.మణుగూరు సమీపంలోని దుర్గంగుట్ట బ్లాక్‌లో సగటున 266.21 పీపీఎం స్థాయిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జీఎస్ఐ నిర్ధారించిందని, మొత్తంగా సింగరేణి గనుల్లో లాంథనం, సీరియం లాంటి ఆరు రకాల రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, ఇట్రిడియం, స్కాండియం, డిస్ప్రోజియం లాంటి హెవీ రేర్ ఎర్త్ మూలకాల ఉనికిని గుర్తించామన్నారు.

శనివారం,
జూన్ 14, 2025
పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ప్రభాస్ 'రాజా సాబ్' టీజర్ లీక్.. టీమ్ హెచ్చరిక!



పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. జూన్ 16న టీజర్ విడుదల చేయనున్నారు మేకర్స్. అయితే టీజర్ రాకముందే దీనికి లీకుల బెడద మొదలైంది. ఈ టీజర్‌లోని కొన్ని సన్నివేశాలు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో లీక్ అయినట్లు తెలుస్తుంది. దీంతో ఈ విషయంపై చిత్రబృందం తాజాగా స్పందిస్తూ.. నెటిజన్లకు హెచ్చరిక జారీ చేసింది. ఎవరైనా 'రాజాసాబ్' కంటెంట్‌కు సంబంధించిన అనధికారిక వీడియోలు, ఫొటోలు షేర్ చేస్తే, వారి సోషల్ మీడియా అకౌంట్‌ను తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. సినిమాటిక్ అనుభూతిని అందించడానికి చిత్రబృందం ఎంతో కష్టపడుతోందని, దీనికి అందరూ సహకరించాలని కోరింది.

# 'కుబేరా' ప్రీ రిలీజ్ ఈవెంట్.. కొత్త డేట్ ఇదే.!




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర' పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్‌అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు మేకర్స్. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.

# కూలీలో నన్ను నేను చూసుకుని షాక్ అయ్యాను: నాగార్జున



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నాగార్జున ప్రస్తుతం రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇప్పటికే 'కుబేర' విడుదలకు సిద్ధం కాగా.. మరోవైపు ఆయన నటించిన 'కూలీ' చిత్రం కూడా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు సినిమాలకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నారు నాగార్జున. ఒక ఇంటర్వ్యూలో నాగార్జున మాట్లాడుతూ.. దర్శకుడు శేఖర్ కమ్ముల అంటే తనకెంతో అభిమానమని తెలిపారు. తనతో 15 ఏళ్లుగా సినిమా చేయాలని చూస్తున్నాను. 'కుబేర'తో ఆ కల నెరవేరింది. శేఖర్ చిత్రాలు మిగతా సినిమాలకంటే చాలా భిన్నంగా ఉంటాయి. అయితే 'కుబేర' కథతో నా దగ్గరికి వచ్చినప్పుడు నేను షాక్ అయ్యాను. శేఖర్ నువ్వు నిజంగానే ఈ సినిమా చేయాలనుకుంటున్నావా?' అని అడిగాను. అప్పుడు శేఖర్ అవును అని తెలిపాడు. 'కుబేర' కోసం శేఖర్ ఎంతో రీసెర్చ్ చేశాడు. ఈ సినిమాలో ఆయన చెప్పిన కొన్ని ఆసక్తికర విషయాలు విని నేనే షాక్ అయ్యాను. న్యాయంపై ఆయనకు బలమైన నమ్మకం ఉంది. ఏదో ఒక స్కామ్‌నో లేదా ఏ ఒక్కరినో ఆధారంగా చేసుకొని ఈ కథ రాయలేదు. సమాజంలో చూస్తున్న విషయాలనే ఇందులో చెప్పారు. పేద, ధనిక, మధ్యతరగతి కుటుంబాల్లో ఏం జరుగుతుందనే దాన్ని ఇందులో చూపించారు. తాను అనుకున్న కథను చాలా అందంగా స్క్రీన్ మీదకు తీసుకువచ్చాడు" అని నాగార్జున చెప్పుకొచ్చారు. ఇక 'కూలీ' సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రంలో నా పాత్ర కీలకంగా ఉండబోతుంది. ఈ సినిమాలో నన్ను నేను చూసుకుని షాక్ అయ్యాను. దర్శకుడు లోకేష్ కనగరాజ్ నన్ను కొత్తగా చూపించబోతున్నాడు. ఇది పూర్తిగా మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది అంటూ నాగార్జున వివరించారు.

# ఈ వయస్సులోను బాలయ్య ఇంత యాక్టివా.. ఆయన ఫుడ్ సీక్రెట్ ఏంటి?



నందమూరి నటసింహం బాలయ్య జూన్ 10న తన 65వ బర్త్ డే జరుపుకున్నారు. ఆయనకి సినీ ఇండస్ట్రీకి సంబంధించిన ప్రముఖులే కాక పలువురు రాజకీయనాయకులు కూడా బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఇక బాలయ్య బర్త్ డే సందర్భంగా విడుదలైన అఖండ టీజర్ ప్రకంపనలు పుట్టిస్తుంది. కేవలం 24 గంటల్లోనే అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. విడుదలైన 24 గంటల్లోనే 24 మిలియన్లకు పైగా వ్యూస్‌తో పాటు, 5.90 లక్షలకు పైగా లైక్‌లను సాధించి యూట్యూబ్‌లో ట్రెండింగ్ జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఘనతపై చిత్ర బృందంతో పాటు అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. నందమూరి బాలకృష్ణ 1974లో వచ్చిన "తాతమ్మ కల" చిత్రంతో తన నట జీవితాన్ని ప్రారంభించారు. గత 50 ఏళ్లుగా అలుపన్నది లేకుండా శ్రమిస్తున్నారు. ఒకవైపు స్టార్ హీరోగా, మరోవైపు రాజకీయ నాయకుడిగా కూడా బాలయ్య తన సత్తా చూపుతున్నారు. హిందూపురం నుంచి మరోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై హ్యాట్రిక్ కొట్టేశారు. ఇక ఆయన సేవలకి గాను కేంద్ర ప్రభుత్వం బాలకృష్ణను పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. ఇక బాలయ్యకి 65 ఏళ్లు వచ్చిన ఎంత ఎనర్జిటిక్‌గా ఉంటారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ వయస్సులో కూడా ఆయన అంత యాక్టివ్‌గా ఉంటున్నాడు కాబట్టి బాలయ్య తీసుకునే డైట్ ఏమిటో తెలుసుకోవాలని చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. అయితే బాలకృష్ణకు ఆహారం విషయంలో పెద్దగా ఎలాంటి నియమాలు పెట్టుకోరు. ఆయన తనకు నచ్చిన ఆహారం తినేస్తూ ఉంటారు. సినిమాకు సంబంధించిన క్యారెక్టర్ కోసం అవసరం అయితే స్వల్పంగా డైట్ లో పలు మార్పులు చేసుకుంటారు. ఇక స్టార్ హీరో నందమూరి నటసింహం బాలయ్య జూన్ 10న తన 65వ బర్త్ డే జరుపుకున్నారు. ఆయనకి సినీ ఇండస్ట్రీకి సంబంధించిన ప్రముఖులే కాక పలువురు రాజకీయనాయకులు కూడా బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఇక బాలయ్య బర్త్ డే సందర్భంగా విడుదలైన అఖండ టీజర్ ప్రకంపనలు పుట్టిస్తుంది. కాబట్టి ఇంటి నుండి స్పెషల్ భోజనం ఒకవైపు స్టార్ హీరోగా, మరోవైపు రాజకీయ నాయకుడిగా కూడా బాలయ్య తన సత్తా చూపుతున్నారుతెచ్చుకొని తినాలని బాలయ్యకి ఏమి ఉండదు. సెట్‌లో ఉన్నప్పుడు అందరూ తినే ప్రొడక్షన్ ఫుడ్ తీసుకుంటారు. సెట్‌లో అందరితో కలిసి ప్రొడక్షన్ ఫుడ్ తీసుకోవడమే తనకు ఇష్టమని బాలకృష్ణ చెబుతుంటారు. నటుడు, రాజకీయ నాయకుడిగా అదరగొడుతున్న బాలయ్య హోస్ట్‌గా కూడా సత్తా చాటారు. అన్‌స్టాపబుల్ అనే షోతో బాలయ్య ఎలాంటి రికార్డులు తిరగరాసారో మనం చూశాం

# ఏంటి.. నిహారిక సైలెంట్‌గా నిశ్చితార్థం చేసుకుందా.. త్వరలోనే రెండో పెళ్లి..!



ఎమెగా డాటర్ ముద్దుల కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. యాంకర్‌గా అదరగొట్టిన నిహారిక ఆ తర్వాత నటిగా తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. కొణిదెల నిహారిక 2015 నుంచి తెలుగు చిత్ర పరిశ్రమలో యాక్టివ్ గా ఉంటోంది. ఒక మనసు చిత్రంతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత హ్యాపీ వెడ్డింగ్, సూర్యకాంతం, సైరా నర్సింహ రెడ్డి, డార్లింగ్, వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ ఈ అమ్మడు నటించిన ఏ చిత్రం కూడా బ్లాక్ బాస్టర్ హిట్స్ ను అందుకోలేకపోయింది. మరోవైపు పలు వెబ్ సిరీస్ ల్లోనూ నటించినా పెద్దగా ఫలితం లేకుండా పోయింది. డెడ్ పిక్సెల్స్, బెంచ్ లైఫ్ వంటి సిరీస్ ల్లో నటించిన కూడా సక్సెస్ అందుకోలేకపోయిందిఇక నిర్మాతగా తన అదృష్టం పరీక్షించుకునేందుకు సిద్ధమైన ఈ ముద్దుగుమ్మ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో నిర్మించిన కమిటీ కుర్రాళ్లు చిత్రంతో బ్లాక్ బాస్టర్ హిట్ ను సొంతం చేసుకుంది. రూ.10 కోట్లతో నిర్మించిన ఈ చిత్రానికి రూ.25 కోట్ల గ్రాస్ కలెక్ట్ అయ్యింది. ఇక తెలుగులో మనోజ్ నటిస్తోన్న "వాట్ ది ఫిష్" అనే సినిమాలో నిహారిక హీరోయిన్‌గా ఎంపికైంది. ఈ సినిమా అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా నిహారికకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. నిహారిక సీక్రెట్‌గా నిశ్చితార్థం చేసుకుందని, త్వరలోనే రెండో పెళ్లి చేసుకోనుందంటూ ప్రచారం ఊపందుకుంది. నిహారిక కొణిదెల తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేసిన ఒక ఫొటో ప్రస్తుతం అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ ఫొటో చూస్తుంటే ఏదో శుభకార్యం, పూజ లేదా నిశ్చితార్థం వంటి వేడుకకు సంబంధించినదిగా కనిపిస్తోంది. ఈ ఫొటోలో నిహారిక పట్టుచీర ధరించి సంప్రదాయబద్ధంగా కనిపించారు. ఆ ఫొటో చూస్తే నిహారిక నిశ్చితార్థం చేసుకున్నదనే చర్చ నడుస్తోంది. పూర్తి ఫొటో పోస్టు చేయకుండా కేవలం చేయి.. పూలు కనిపించేలా షేర్ చేసి నెటిజన్ల మెదడుకు పదును పెట్టింది. అది కచ్చితంగా నిశ్చితార్థం ఫొటో అని కొందరు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలానే నిహారిక నిశ్చితార్థం న్యూస్ కూడా వైరల్‌గా మారిం

# ఓటీటీలోకి వచ్చేసిన 'రానా నాయుడు 2'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే.!



విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన 'రానా నాయుడు' వెబ్ సిరీస్ సీజన్ 2 తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది. అమెరికన్ సిరీస్ రే డోనవన్‌కి రీమేక్‌గా వచ్చిన ఫస్ట్ సీజన్ మంచి విజయాన్ని అందుకుంది. దీంతో దీనికి కొనసాగింపుగా రెండో సీజన్‌ను తీసుకువచ్చారు మేకర్స్. కరణ్ అంశుమాన్, సుపర్ణ్ ఎస్. వర్మ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్‌లో సుర్వీన్ చావ్లా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, గౌరవ్ చోప్రా, ప్రియ బెనర్జీ, రాజేష్‌జైస్‌తదితరులుకీలకపాత్రల్లో నటించారు.

# విజయ్ బర్త్‌డే రోజున 'జననాయగన్' ఫస్ట్ గ్లింప్స్!



తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్‌మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగ అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి తాజాగా ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. మరో 8 రోజుల్లో విజయ్ పుట్టినరోజు రాబోతుంది. ఈ సందర్భంగా అభిమానుల కోసం మేకర్స్ భారీ సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు తెలుస్తుంది. జూన్ 22న జననాయగన్ ఫస్ట్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేస్తున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మిస్తుంది. పూజ హెగ్దేతో పాటు ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాను జనవరి 09 2026న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే వెల్లడించింది.

# పెద్ద స్కెచ్చే వేసిన అల్లు అర్జున్.. ఈ సారి ఏకంగా మలయాళ డైరెక్టర్‌తో..!



పుష్ప2 తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో హ్యాట్రిక్ చిత్రం రాబోతుందని చాలా మంది అనుకున్నారు. కాని అట్లీతో భారీ ప్రాజెక్ట్ చేస్తున్నాడు బన్నీ. ఈ మూవీ హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతుంది. ఇక ఈ సినిమా తర్వాత బన్నీ ఏ దర్శకుడితో సినిమా చేయనున్నాడు అనే దానిపై ఇప్పటి నుండే చర్చ నడుస్తుంది. అట్లీతో సినిమా తర్వాత అయినా త్రివిక్రమ్‌తో బన్నీ సినిమా చేస్తాడేమో అన్న ఊహాగానాలకు బ్రేక్ వేసేలా, గీతా ఆర్ట్స్ నుంచి వచ్చే నెక్స్ట్ బిగ్ అనౌన్స్‌మెంట్‌పై జోసెఫ్ పేరు వినగానే సినీ ప్రియులకు గుర్తొచ్చేది 'మిన్నల్ మురళీ'. 2021లో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన ఈ చిత్రం బాసిల్‌కు విపరీతమైన పేరు తెచ్చిపెట్టింది. అదే సమయంలో 'జయ జయ జయ జయహే' లాంటి సెటైరికల్ కామెడీ హిట్‌తో కూడా తెలుగు ప్రేక్షకుల మనసులు బన్నీ వాస్ క్లారిటీ ఇచ్చాడు. రీసెంట్‌గా బన్నీ వాసు త్రివిక్రమ్ సినిమా కాదు, ఊహించని కాంబినేషన్ అంటూ ట్వీట్ చేసాడు. దాంతో అభిమానుల్లో బన్నీ నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై ఉత్సుకత పెరిగిపోయింది. ఎవరా అని ఆరా తీస్తే మలయాళ డైరెక్టర్ బాసిల్ జోసెఫ్ పేరు వినిపిస్తుంది. ఆయనతోనే బన్నీ నెక్స్ట్ అంటున్నారు. బాసిల్ జోసెఫ్ పేరు వినగానే సినీ ప్రియులకు గుర్తొచ్చేది 'మిన్నల్ మురళీ'. 2021లో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన ఈ చిత్రం బాసిల్‌కు విపరీతమైన పేరు తెచ్చిపెట్టింది. అదే సమయంలో 'జయ జయ జయ జయహే' లాంటి సెటైరికల్ కామెడీ హిట్‌తో కూడా తెలుగు ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నాడు. ఇప్పుడు బాసిల్ %-% బన్నీ కాంబో ఫిక్స్ అయినట్లు వార్తలు వస్తుండటంతో, ఇది మలయాళ-తెలుగు సినీ ప్రపంచానికి సమయంలో 'జయ జయ జయ జయహే' వారధిగా మారే ప్రాజెక్ట్ అవుతుందా? అనే చర్చ మొదలైంది. అల్లు అర్జున్‌కి కేరళలో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు లేదు. అక్కడ ఆయనకు 'మల్లు అర్జున్' అన్న బిరుదే ఉంది. ఇలాంటి బన్నీ.. మలయాళ ఇండస్ట్రీ క్రియేటివ్ డైరెక్టర్‌తో సినిమా చేయనున్నాడంటే, కేరళ ఆడియన్స్‌కి పండగే. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ స్క్రిప్ట్ వర్క్ దశలో ఉందట. వచ్చే నాలుగు నెలల్లో గీతా ఆర్ట్స్ నుంచి ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ కాంబినేషన్ నిజంగా లాక్ అయిందా, లేదా ఇంకోసర్ప్రైజ్ ఉన్నదా అన్నదే ఆసక్తికర అంశం.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com